సహనం అంటే మనుషులను ఉ న్నది ఉన్నట్లుగా అంగీకరించవద్దు, అలాగని వారిని సహించవద్దు. చా లామంది సహనాన్ని ఒక సద్గు ణం గా భావిస్తారు, కానీ వాస్తవానికి స హనం అనేది ఒక ప్రతికూల పదం. మీకు ఏదైనా నచ్చితే, దానిని స హించాల్సిన అవసరం లేదు. సహ నం అనేది తీవ్రమైన అయిష్టాన్ని సూచిస్తుంది, అది ఏ క్షణంలోనైనా ద్వేషంగా మారగలదు. అది ఒక ర కమైన వేరుగా ఉ న్నామనే భావన ను, సంకుచిత మనస్తత్వాన్ని, చైత న్యం యొక్క పరిమితిని సూచిస్తుం ది. మీరు సహిస్తున్నప్పుడు, అది ఒక తాత్కాలిక స్థితి. సహనం అనే ది విస్ఫోటనం చెందగల అగ్నిపర్వ తం లాంటిది. మీరు సహిస్తున్నారం టే, కేవలం పట్టుకుని వేలాడుతు న్నారని అర్థం. అంగీకారం కూడా ప్రతికూలమైనదే. ప్రేమించలేని దా నిని మీరు అంగీకరిస్తారు. సహనం మరియు అంగీకారం అనేవి తీర్పు మరియు వేర్పాటుతో కూడి ఉంటా యి. ప్రశ్న: "కానీ మనం మనుష లను ఉన్నది ఉన్నట్లుగా అంగీకరిం చాలి కదా?" మీరు వారిని ప్రేమించ కపోతే, అప్పుడు మీరు వారిని అం గీకరించాల్సి వస్తుంది. నేను మీకు చెబుతున్నాను, మనుషులను ఉ న్నది ఉన్నట్లుగా అంగీకరించవద్దు. వారిని ఉన్నది ఉన్నట్లుగా ప్రేమిం చండి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 165 | బుధవారం | 15 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5



## బిహార్ కొత్త సీఎం సమ్రాట్ చౌదరి!

నేడు ఉదయం 11 గంటలకు ప్రమాణం

.. సీఎం పదవికి నితీశ్ రాజీనామా

డిప్యూటీ సీఎం పదవి తీసుకోవటానికి నితీశ్ కుమారుడు నిశాంత్ విముఖత



## ఛత్తీస్‌గఢ్ పవర్ ప్లాంట్‌లో పేలిన బాయిలర్

13మంది కార్మికుల మృతి, మరో 21 మందికి గాయాలు

# దక్షిణాది రాష్ట్రాలపై దయలేని బీజేపీ

## 50 శాతం పేరుతో సీట్ల కోటా తగ్గించే యత్నం



అన్యాయంపై అందరం కలిసి పోరాడాలి

గాంధీ, అంబేడ్కర్.. దేశానికి రెండు కళ్లు

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం

దళితులకు అత్యంత ప్రాధాన్యమిచ్చాం

గత పదేళ్లు పాలించిన నాయకులు..

ఏనాడైనా అంబేడ్కర్‌కు నివాళులర్పించారా?

స్పీకర్ దళితుడనే అసెంబ్లీకి రావడంలేదు

అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేలా బీజేపీ కుట్ర పన్నిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 50 శాతం ప్రాతిపదికన లోక్‌సభ సీట్లు పెంచుతామంటూనే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల కోటా తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విధానంతో దక్షిణాది రాష్ట్రాల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుందని, ఈ చిన్న లెక్క కేంద్రమంత్రులుగా ఉన్నవారికి తెలియడంలేదా? అని ప్రశ్నించారు. రాజ్యాధికారం అంతిమ లక్ష్యమని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చెప్పారని గుర్తుచేశారు. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని అడ్డుకునేందుకు అందరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో పదేళ్లు జరిగిన విధ్వంసాన్ని తాము సరిచేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. ఈ దిశగా తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంటే.. వెనుక నుంచి కొంతమంది కుట్రలు చేస్తూ, గోతులు తవ్వుతున్నారని, వారిని ఆ గోతిలోనే

మిగతా 2 లో

## ఏకపక్షం వొద్దు ఏకాభిప్రాయం ముద్దు

సీట్లు పెంచకుండా చేపడితే మద్దతిస్తాం..

లేదంటే హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలి

ప్రోరేటాకు దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవు

ఏకాభిప్రాయం తర్వాతే నిర్ణయించాలి

ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ



## ప్రజాస్వామ్యం మరింత బలోపేతం

రిజర్వేషన్ల విషయంలో ఆలస్యం మహిళలకు అన్యాయం

ఏమాత్రం ఆలస్యం జరిగినా.. అది దేశ మహిళలకు తీవ్ర అన్యాయం చేసినట్లే..

వారి హక్కుల కోసం ఇక వేచి చూడొద్దు

దేశ మహిళలకు మోదీ బహిరంగ లేఖ

రానున్న 2029 సార్వత్రిక ఎన్నికలు, పలు అసెంబ్లీ ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలవుతాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా మన దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతమై, చైతన్యవంతం అవుతుందని పేర్కొన్నారు. గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 'నారీశక్తి వందన్ అధినియం' సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ మంగళవారం దేశంలోని మహిళలకు ఓ బహిరంగ లేఖ రాశారు.

04

## రేపట్నుంచీ 3 రోజులపాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే అందుకు364 మంది సభ్యుల మద్దతు కావాలి

ఎన్డీయే కూటమి ఎంపీలు 293 మందే

## హోర్ముజ్ స్వేచ్ఛగా, భద్రంగా ఉండాలి

ఫోన్ చర్చల్లో ప్రధాని మోదీ, ట్రంప్ స్పష్టీకరణ

04





## సమర్థించండి లేదంటే నోరుమూసుకోండి

## ప్రజలను తప్పుదారి పట్టించొద్దు

నియోజకవర్గాల పునర్విభజనతో..దక్షిణాదికి అన్యాయం జరగదు

హైబ్రిడ్ నమూనా పేరుతో రేవంత్‌రెడ్డి వితండవాదం..

మేధావితనానికి నిదర్శనం : కిషన్‌రెడ్డి

03



## అతిపెద్ద విగ్రహంతో అప్పుడే అంబేద్కర్‌కు ఘననివాళి

గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు.

03



## మలివిడత చర్చలు

ఇస్లామాబాద్ వేదికగానే ఇరాన్-అమెరికా శాంతి చర్చలు

ఆ దిశగానే ట్రంప్ సంకేతాలు


ఇంకా ధ్రువీకరించని ఇరాన్

ఏర్పాట్లు చేస్తున్న పాకిస్థాన్

హోర్ముజ్ జలసంధిలో కొనసాగుతున్న అమెరికా నిర్బంధం

ఇరాన్ పోర్టులకు సంబంధం లేని నౌకల రవాణాకు అనుమతి

పలు ఇరాన్ నౌకలు వెనక్కి!




04

అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చల కోసం రంగం సిద్ధమవుతోంది. లేదులేదంటూనే ఇరువర్గాలు కూడా సమావేశానికి సిద్ధమవుతున్నాయి. రెండు రోజుల్లో రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని, అదీ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.

# దక్షిణాది రాష్ట్రాలపై దయలేని బీజేపీ

మొదటి పేజీ తరువాయి

పాతిపెట్టే పనిని ప్రజలు చేయాలని అన్నారు. పదేళ్లలో పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేడ్కర్ విగ్రహానికి నివాళు లర్పించారా? అని ప్రశ్నించారు. గత పాలనతో పోల్చితే ప్రజాప్రభుత్వంలో దళితులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. దళిత బిడ్డ స్పీకర్‌గా ఉన్నారనే కారణంతో అసెంబ్లీకి రాకుండా ఆయనను అవమానిస్తున్నారని ప్రతిపక్ష నేత కేసీఆర్‌నుద్దేశించి రేవంత్ అన్నారు. దళిత బిడ్డలు ఆర్థిక మంత్రిగా, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండొద్దా? అని ప్రశ్నించారు.



## ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం..

రాష్ట్రంలో దళితులు, గిరిజనులకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పిస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. కులాల అంతరం తొలగిపోవాలనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తుండడంతోపాటు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను తీసుకువస్తున్నట్టు చెప్పారు. పేదలకు విద్య అందాలన్న అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. రెండేళ్లలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామని, అందులో ఎక్కువగా దళితులు, గిరిజనులే ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉద్యోగాలు లభించాయన్నారు. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తే, భారత్‌ను ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని అంబేడ్కర్ నిరూపించారని సీఎం కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో మహాత్ముడి పాత్ర ఎంత ఉందో.. అంబేడ్కర్ పాత్ర కూడా అంతే ఉందన్నారు. ఇద్దరూ దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. ఇక తెలంగాణ ఉద్యమంలో బడుగు, బలహీనవర్గాలే ముఖ్యపాత్ర పోషించాయని రేవంత్ అన్నారు. తన పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దర్‌ను ఎలా మరిచిపోతామని, జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందెశ్రీ మనవాడు కాదా? అని ప్రశ్నించారు. మంచి పనికి తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని పిలుపునిచ్చారు.

# జీవన్‌రెడ్డిని ఏనాడూ తక్కువగా చూడలేదు

**ఆయన భవిష్యత్తుకు హామీ ఇచ్చినా వినలేదు**

**నాపై వ్యక్తిగత ద్వేషంతోనే బీఆర్ఎస్‌లో చేరారు**

**కేసీఆర్‌తో జత కట్టి కార్యకర్తలను మోసగించారు**

**జగిత్యాల ముఖ్య నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని ఏనాడూ తక్కువ చేసి చూడలేదని, ఆయన గౌరవన్ని తగ్గించేలా ఎప్పుడూ వ్యవహరించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయ భవిష్యత్తుపై హామీ ఇచ్చినా వినకుండా మొండి పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని వీడారన్నారు. తనపై వ్యక్తిగత ద్వేషం, ఈర్ష్యతోనే జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆరోపించారు. గతంలో టీపీసీసీ అధ్యక్ష పదవిని జీవన్‌రెడ్డి కోరుకున్నారని, కానీ పార్టీ నాయకులు, కార్యకర్తల మద్దతుతో ఆ పదవి తనను వరించిం దని అన్నారు. బీఆర్ఎస్‌పై అలుపెరగని పోరాటం చేసి.. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చానని, దీన్ని జీవన్‌రెడ్డి సహించకపోతే తానేం చేయాలని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు ఎంతగానో కష్టపడ్డారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన్ను కరీంనగర్ నుంచి పోటీ చేయాలని కోరామని, కానీ ఆయన నిజామాబాద్ నుంచే పోటీ చేస్తానన్నా.. టికెట్ ఇచ్చామని గుర్తు చేశారు. కానీ, దురదృష్టవశాత్తూ ఆయన ఓటమిపాల య్యారన్నారు. ఎంపీగా పోటీ చేసిన జీవన్‌రెడ్డికి తన సొంత అసెంబ్లీ నియోజకవర్గం జగిత్యాలలో కూడా జనం ఓట్లు వేయలేదని, ఎందుకిలా జరిగిందో జీవన్‌రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దుర్మార్గుడైన కేసీఆర్‌తో జతకట్టి.. కార్యకర్తల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మంత్రి పదవి రాలేదనే కారణంతోనే జీవన్‌రెడ్డి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పదవి రాకపోవడానికి పార్టీ కారణం కాదని, పార్టీపై నెపం నెట్టాలని చూడడం సరికాదని అన్నారు. గతంలో 39మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తన పార్టీలోకి చేర్చుకొని మంత్రివర్గంలో తీసుకున్న కేసీఆర్‌కు జీవన్‌రెడ్డి ఎలా జై కొడతారని ప్రశ్నించారు. పలువురు మాట్లాడుతూ పెద్ద నాయకులు పార్టీని వీడినా తాము కొనసాగుతామని స్పష్టం చేశారు.

# వేసవిలో గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు:సీతక్క



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా గ్రామీణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క హితవు చెప్పారు. ప్రతి రోజూ మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ బయటకు రావద్దన్నారు. ప్రజా భవన్‌లో మంత్రి సీతక్క మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజారోగ్యం ముఖ్యమన్నారు. అత్యవసర పనులు ఉంటే ఉదయం 6-10 గంటల మధ్య పూర్తి చేసుకుని, మిగతా సమయాల్లో ఇంటి వద్దే ఉంటే మంచిదన్నారు. ఎండ తీవ్రత లేని సమయాల్లో పనులు చేయాలని, అవసరమైతే తగిన జాగ్రత్తలతో మాత్రమే పని చేయాలని సీతక్క సూచించారు.

# సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

**ఉద్యోగులతో చర్చలకు సర్కారు సిద్ధం**

**విలీనం, సంఘాల పునరుద్ధరణ అంశాలు తప్ప మిగతావన్నీ చర్చిద్దాం: పొన్నం**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, తమ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల పునరుద్ధరణకు సంబంధించిన అంశాలు ప్రభుత్వం పరిధిలో ఉన్నాయని, ఇవి తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ రెండు అంశాలు ఇప్పటికిప్పుడే తీసుకునే నిర్ణయాలు కాదని, అందువల్ల వాటి పరిష్కారానికి కొంత సమయం పడుతుందని అన్నారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామన్నారు. విలీనం విషయంలో ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యయనం అవసరమని, అందువల్ల చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఇంకా అజ్ఞాతంలో కేవలం నలుగురు మావోయిస్టులు

**గణపతి, సంతోష్,రత్నాబాయి, వార్త శేఖర్**

**తెలంగాణ పోలీస్ శాఖ వెల్లడి**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణాకి చెందిన నలుగురు మావోయిస్టులు మాత్రమే ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని రాష్ట్ర పోలీస్ శాఖ వెల్లడించింది. కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణ రావు అలియస్ గణపతి, పసునూరి అలియాస్ నరహరి అలియాస్ సంతోష్, స్టేట్ కమిటీ సభ్యులు జడే రత్నాబాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు ఉన్నారని పోలీస్ శాఖ వివరించింది.సాయుధ పోరాటం విరమించి.. జనజీవన స్రవంతిలో కలవాలంటూ ఇప్పటికే మావోయిస్టులకు డీజీపీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణా ప్రభుత్వ లొంగుబాటుతోపాటు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలు పొందాలను మావోయిస్టులకు పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే.మరోవైపు సోమవారం కాంకేర్ జిల్లాలో భద్రతా బలగాల కూంబింగ్ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎల్‌ఓసీ కమాండర్ రూపీ రెడ్డి అలియాస్ రంగబోయిన భాగ్య (46) మరణించారు. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం ఆమె స్వస్థలం. రెండు దశాబ్దాలుగా ఆమె అజ్ఞాతంలో ఉంటున్నారు. మూడు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్‌గా రూపీ రెడ్డి ఉన్నారు. ఆమెపై రూ. 5 లక్షల రివార్డు ఉంది. ఆమె మృతదేహానికి ఇప్పటికే పోస్ట్‌మార్టం పూర్తయింది. మంగళవారం సాయంత్రం ఈ మృతదేహం ఆమె స్వగ్రామానికి చేరుకోనుంది. బుధవారం రూపీ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ఏకపక్షం వొద్దు ఏకాభిప్రాయం ముద్దు

**సీట్లు పెంచకుండా చేపడితే మద్దతిస్తాం..**

**లేదంటే హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలి**

**ప్రోరేటాకు దక్షిణాది రాష్ట్రాలు ఒప్పుకోవు**

**ఏకాభిప్రాయం తర్వాతే నిర్ణయించాలి**

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ**

**ప్రోరేటాను వ్యతిరేకిద్దాం.. హైబ్రిడ్‌ను కోరదాం**

**ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి సీఎంలకు రేవంత్ లేఖలు**

**నేడు ఢిల్లీకి వెళ్లనున్న ముఖ్యమంత్రి**

**ఎంపీగా వేం నరేందర్‌రెడ్డి ప్రమాణం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేపట్టినా, ప్రోరేటా పద్ధతిలో చేసినా.. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పద్ధతుల్లో డీలిమిటేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవన్నారు. లోక్‌సభ సీట్ల పెంపు లేకుండా పునర్విభజనకైతే సంపూర్ణ మద్దతు ఇస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా సీట్ల సంఖ్యను పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మార్చుతూ డీలిమిటేషన్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అలాగే చేయవచ్చన్నారు. లేని పక్షంలో తాను ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్‌ను పరిశీలించాలని కోరారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రధాని మోదీకి బహిరంగ లేఖ రాశారు. నియోజకవర్గాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మహిళల రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి.. ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను అమలు చేయాలని, అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని తెలిపారు.

## ఆ ప్రతిపాదనే వివాదాస్పదం..

లోక్‌సభ సీట్లను 850కి పెంచే ప్రతిపాదనే వివాదాస్పద అంశమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి.. వాటిని ప్రోరేటా పద్ధతిలో కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా లేదా ప్రోరేటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని తెలిపారు. 1970ల నుంచి దేశం జనాభా నియంత్రణ విధానంపై దృష్టి పెట్టినప్పటికీ, రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందన్నారు. జనాభాలో తేడాల వల్ల జాతీయ ఐక్యతపై ప్రభావం పడే ప్రమాదాన్ని గుర్తించి.. ఇందిరాగాంధీ, వాజపేయి వంటి నాయకులు ఈ అంశాన్ని వాయిదా వేశారని గుర్తు చేశారు. ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రోరేటా పద్ధతిలో సీట్ల పెంపు చేపడితే.. దేశ సమాఖ్య సమతుల్యత దెబ్బతింటుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు అన్ని ప్రాంతాల సమాన ప్రాతినిధ్యం దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. సీట్ల పెంపుతో దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్రం పూర్తిగా విశ్లేషించలేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని తెలిపారు. ఇవన్నీ జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రతిపాదనతో ఈ రాష్ట్రాలన్నీ నిర్మాణాత్మకంగా నష్టపోతాయని, రాజకీయంగా బలహీనపడే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.

## ప్రోరేటాతో రాజకీయ అసమతుల్యత..

ప్రోరేటా విధానం కేవలం గణాంకాల మార్పుగా కాకుండా, రాజకీయ అసమతుల్యతకు దారి తీస్తుందని సీఎం రేవంత్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీలో ఇప్పటికే పక్షపాతం, వివక్ష ఉందన్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని ఉదహరించారు. ఇది దక్షిణాది-ఉత్తరాది అసమానతకు సంకేతమని పేర్కొన్నారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందన్నారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతోందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది-మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని తెలిపారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష పడుతుందని, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇది అంకెల విషయం కాదని, దేశ సమగ్రత, సమానత్వం, న్యాయానికి సంబంధించిన ప్రాథమిక అంశమని వివరించారు. దక్షిణ రాష్ట్రాలు జాతీయ ఆదాయానికి నిరంతరం సహకరిస్తూ, సుపరిపాలన, అభివృద్ధి ప్రమాణాలు కొనసాగిస్తున్నాయన్నారు. ఈ కృషిని పట్టించుకోకుంటే.. దేశ ఐక్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. అందరికీ న్యాయం జరిగేలా స్థిరమైన పరిష్కారం అవసరమన్నారు.

## హైబ్రిడ్ మోడల్ ఓ ప్రత్యామ్నాయం..

తాను ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడల్ ఒక ప్రత్యామ్నాయంగా ఉంటుందని ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అందరి ప్రాతినిధ్యంతోపాటు అన్ని రాష్ట్రాల సహకారాన్ని ఈ మోడల్ సమతుల్యం చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు సూచించిన రిజర్వేషన్లకు 50 శాతం, మెరిట్‌కు 50 శాతం విధానాన్ని లేఖలో ప్రస్తావించారు. హైబ్రిడ్ మోడల్ ప్రకారం.. కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని ప్రోరేటా పద్ధతిలో, మిగతా సగాన్ని రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం (జీఎస్‌డీపీ), అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా కేటాయించాలని సూచించారు. దీంతో అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నష్టపోకుండా ఉండటంతో పాటు, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రం అమలవుతుందన్నారు. ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. మరోవైపు లోక్‌సభ సీట్లను ప్రోరేటా పద్ధతిలో పెంచే ప్రతిపాదన తమకు నష్టం చేస్తుందని, దీనిని వ్యతిరేకిద్దామని దక్షిణాది రాష్ట్రాలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడుతోపాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి ముఖ్యమంత్రులకు మంగళవారం లేఖలు రాశారు. అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రీడ్ మోడల్‌ను పరిశీలించాలని కోరేందుకు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు.'

## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆయనతోపాటు.. ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డి కూడా వెళుతున్నారు. రాజ్యసభ సభ్యుడిగా కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ఈ నెల 9న ముగిసింది. ఆ స్థానంలో ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయన ప్రమాణ స్వీకారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వీక్షించనున్నారు. అలాగే కీలకమైన లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం పార్లమెంటు ముందుకు వస్తున్న నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల వాదన వినిపించేందుకు వీలుగానూ సీఎం ఢిల్లీకి వెళుతున్నారు. ఏఐసీసీ నిర్వహించనున్న ముఖ్య సమావేశాలకు అందుబాటులో ఉండనున్నారు. ఈ అంశంపై దక్షిణాది రాష్ట్రాలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నం కూడా రేవంత్‌రెడ్డి చేయనున్నట్లు చెబుతున్నారు.

# అతిపెద్ద విగ్రహంతో అప్పుడే అంబేద్కర్‌కు ఘననివాళి

**గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోంది**

**అంబేద్కర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నేత కేటీఆర్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమి లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేద్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేద్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేద్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సమర్ధించండి లేదంటే నోరుమూసుకోండి

**సమర్థించండి.. లేదా నోరుమూసుకొని కూర్చోండి**

**నియోజకవర్గాల పునర్విభజనతో..దక్షిణాదికి అన్యాయం జరగదు**

**హైబ్రిడ్ నమూనా పేరుతో రేవంత్‌రెడ్డి వితండవాదం.. మేధావితనానికి నిదర్శనం : కిషన్‌రెడ్డి**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వంటి కాంగ్రెస్ చేయలేని పనులను నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చేతనైతే సమర్థించాలని, లేదంటే నోర్మూసుకుని కూర్చోవాలని సూచించారు. అంతే తప్ప.. తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదారి పట్టించవదని హితవు పలికారు. ఢిల్లీలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రాల వారీగా 50 శాతం లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాదికి రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనడం వాస్తవం కాదన్నారు. ప్రస్తుతం దేశంలోని మొత్తం ఎంపీ సీట్లలో దక్షిణాదికి 24 శాతం సీట్లున్నాయని, సీట్ల సంఖ్య పెంచాక కూడా 24 శాతమే ఉంటాయని చెప్పారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వితండవాదం చేస్తున్నారని, దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ ప్రతిపాదించిన హైబ్రిడ్ నమూనా అనే కొత్త ఫార్ములా ఆయన మేధావితనానికి అద్దం పడుతోందని ఎద్దేవా చేశారు. 50 శాతం సీట్లు జనాభా ప్రతిపాదికన, మరో 50 శాతం ఎకనమిక్ ఇండెక్స్ ఆధారంగా ఇవ్వాలనే ప్రతిపాదన ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఎప్పుడైనా వెనుకబడిన ప్రాంతాలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రాధాన్యం, చేయూతనిచ్చి ముందుకు తేవాలనుకుంటారని, కానీ.. సీఎం హోదాలో రేవంత్ చేసిన ప్రతిపాదనకు దేశమంతా ఆశ్చర్యపోతోందని అన్నారు. జీడీపీ వృద్ధి రేటు ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న రేవంత్‌రెడ్డి.. రేపు ఎమ్మెల్యే సీట్ల పెంపులోనూ ఆదిలాబాద్, మెదక్, మహబూబ్‌నగర్‌లో సీట్లు తగ్గించి రంగారెడ్డి, హైదరాబాద్‌లో సీట్లు పెంచేలా నిర్ణయం తీసుకుంటారా? అని ప్రశ్నించారు.

### దక్షిణాదికి కీలక పదవులు ఇచ్చిన మోదీ..

జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదికి నష్టమని ఇన్నాళ్లూ కాంగ్రెస్ వాదించిందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు ఆ సమస్యను అధిగమించి ఏ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా మోదీ సర్కారు నిర్ణయం తీసుకుందని చెప్పారు. తనకు, బండి సంజయ్‌కు భవిష్యత్తులో బంట్రోతు పని ఉంటుందని సీఎం చేసిన వ్యాఖ్యలు సరికాదని, కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను, తెలుగు నాయకులను బంట్రోతులుగా చూసిందని అన్నారు. గతంలో ఇష్టారాజ్యంగా ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రులను మార్చిందన్నారు. నాడు విమానాశ్రయంలో సీఎం అంజయ్యను రాజీవ్‌గాంధీ ఎలా అవమానించారో, టీడీపీ ఎందుకు పుట్టిందో రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ.. తెలుగు ప్రజలకు, దక్షిణాదికి కీలక పదవులు ఇచ్చారని తెలిపారు. దక్షిణాది నుంచి ఇద్దరికి ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చారని, ఆర్థిక, రక్షణ, వాణిజ్య, గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖ వంటి ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు.

దక్షిణాదిన తమకు బలం లేకపోయినా.. ఈ ప్రాంతానికి చెందిన జైశంకర్, వెంకయ్యనాయుడిని వేరే రాష్ట్రాల నుంచి రాజ్యసభకు పంపించి కేంద్ర మంత్రులను చేశామన్నారు. కె.లక్ష్మణ్ వలసపోయారనే ముందు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ కేరళకు ఎందుకు వచ్చారో, అభిషేక్ సింఘ్వీ తెలంగాణకు ఎందుకొచ్చారో రేవంత్ చెప్పాలన్నారు.

# పండి పొర్లినా ప్రజలు క్షమించరు

**పాదయాత్ర చేసిన ఎవరు పట్టించుకోరు**

**కేటీఆర్.. ముందు మీ చెల్లెలి ప్రశ్నలకు సమాధానం చెప్పు**

**పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్**

**అభివృద్ధి పథకాలను ప్రచారం చేయండి**

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొంగులేటి**



**ప్రజా దీవెన, ఖమ్మం :** 'కేటీఆర్ పాదయాత్ర చేస్తానని చెబుతున్నారు. ఆయన పాదయాత్ర కాదు.. పండి పొర్లినా రాష్ట్ర ప్రజలు క్షమించరు. ముందు మీ చెల్లెలి ప్రశ్నలకు సమాధానం చెప్పి ఆ తర్వాత పాదయాత్ర చేయి' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100 ఎమ్మెల్యే సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మహేష్‌కుమార్‌తోపాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, వైరా, సత్తుపల్లి ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి తదితరులు హాజరయ్యారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా తొలుత వారు ఖమ్మం జెడ్పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, కమిటీ సభ్యులతో మహేష్‌కుమార్ ప్రమాణం చేయించారు. అనంతరం మహేష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు, నేతలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని దోచుకొని రూ.వేల కోట్లు సంపాదించారని కేటీఆర్ చెల్లెలే బహిరంగంగా చెబుతున్నారని చెప్పారు. నాడు దోచుకొని మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లోనే కాదు ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని స్పష్టంచేశారు. తాము పనిచేసి ప్రజలను ఓట్లడుగుతాం తప్ప.. దేవుళ్ల పేరుతో ఓట్లు అడగబోమని బీజేపీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రైతులకు మేలు జరగకూడదని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. రాష్ట్రంలో పదేళ్లు దొరల ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకొని అవినీతి పాలన సాగించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. గత పాలకులు గోరంత పనిచేసి కొండంత ప్రచారం చేసుకున్నారని, మనం కొండంత అభివృద్ధి చేస్తున్నా గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు.

# వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో నిర్మూలించాం

**జమ్మూ, కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని బలహీనపర్చాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వామపక్ష తీవ్రవాదాన్ని మూలాలతో సహా నిర్మూలించాలనే లక్ష్యాన్ని తమ ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల కట్టడి, సైబర్ భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, నూతన న్యాయ చట్టాల అమలు, సమన్వయ భద్రత- అభివృద్ధి వ్యూహం ద్వారా వామపక్ష ఉగ్రవాదాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించడంలో పురోగతి సాధించిందని వివరించారు. అలాగే, జమ్మూ, కశ్మీర్‌లో ఉగ్రవాద వ్యవస్థను గణనీయంగా బలహీనపరిచామని చెప్పారు. సమగ్ర పాలన, అంతర్-ఏజెన్సీ సమన్వయం, లక్ష్యాధారిత అంతర్గత భద్రతా నిర్వహణ దిశగా జరిగిన విస్తృత మార్పు ద్వారా ఈ ఫలితాలు వచ్చాయని అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్ రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఐదో స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్, సీఎం భూపేంద్రభాయి రజనీకాంత్ పటేల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తోపాటు బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. భద్రత, స్వేచ్ఛ ఒకదానిని మరొకటి బలపరచేలా ఉండాలే తప్ప బలహీనపర్చకూడదని అన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదాం

**అదే.. రాజ్యాంగ నిర్మాతకు నిజమైన నివాళి**

**జయంతి వేడుకల్లో పలువురు వక్తల పిలుపు**



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, అదే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, దానం నాగేందర్, నవీన్ యాదవ్, మందుల సామేల్, మాజీద్ హుస్సేన్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏర్పాటు చేసిన సభ వేదిక వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్సీలు, ఎస్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం రే వంత్‌రెడ్డి నాయకత్వంలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నామన్నారు లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ భవన్ స్థానంలో అంబేద్కర్ నాలెడ్జి టవర్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పాల్గొని మాట్లాడారని, గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఈ సభ వేదికపై మాట్లాడలేదని గుర్తు చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తాను మంత్రిని అయ్యానని చెప్పారు. దేశంలో సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల తెలంగాణ ఏర్పడిందని, అసమానతలు రూపుమాపి సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మహిళలకు సమానత్వ హక్కు కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన స్ఫూర్తితోనే మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు తీసుకురాబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అంబేద్కర్ స్ఫూర్తి పాలకులకు దిక్సూచి అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కాగా, లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్పీకర్ ప్రసాద్‌కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాళులర్పించారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు తదితరులు అంబేద్కర్‌కు పుష్పాంజలి ఘటించారు. దేశంలోని అన్నివర్గాలను సంఘటితం చేసిన ఘనత అంబేద్కర్‌దేనని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మేడ్చల్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆమె సహపంక్తి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సామాజిక న్యాయం చేకూర్చేందుకు అంబేద్కర్ చేసిన కృషి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

### 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద సందడి

అంబేద్కర్ జయంతి వేళ 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద సందడి నెలకొంది. పలు జిల్లాల నుంచి సందర్శకులు, అంబేద్కర్ వాదులు, దళిత సంఘాల ప్రతినిధులు తరలివచ్చి.. విగ్రహం వద్ద నివాళులర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ తదితరులు అంబేద్కర్ పాదాల వద్దకు వెళ్లి పుష్పాంజలి ఘటించారు. కాగా, ప్రపంచంలోనే అతి పెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని రెండున్నరేళ్లు బందీగా ఉంచిన కాంగ్రెస్ సర్కారు.. బీఆర్ఎస్ హెచ్చరికతో అక్కడ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిందని కేటీఆర్ తెలిపారు. అంబేద్కర్‌పై అభిమానం మాటల్లోనే కాకుండా చేతల్లో చూపిన వ్యక్తి కేసీఆర్ అన్నారు.

# ప్రజాస్వామ్యం మరింత బలోపేతం

**2029లో మహిళా రిజర్వేషన్ల అమలుతో దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతం**

**ఏమాత్రం ఆలస్యం జరిగినా.. అది దేశ మహిళలకు తీవ్ర అన్యాయం చేసినట్లే..**

**వారి హక్కుల కోసం ఇక వేచి చూడొద్దు**

**దేశ మహిళలకు మోదీ బహిరంగ లేఖ**



**న్యూఢిల్లీ/డెహ్రాడూన్, ఏప్రిల్ 14:** రానున్న 2029 సార్వత్రిక ఎన్నికలు, పలు అసెంబ్లీ ఎన్నికల నాటికి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలవుతాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా మన దేశ ప్రజాస్వామ్యం మరింత బలోపేతమై, చైతన్యవంతం అవుతుందని పేర్కొన్నారు. గురువారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 'నారీశక్తి వందన్ అధినియం' సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ప్రధాని మోదీ మంగళవారం దేశంలోని మహిళలకు ఓ బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. చట్టసభల్లో రిజర్వేషన్ల విషయంలో ఇక ఏమాత్రం ఆలస్యం జరిగినా.. అది మన దేశ మహిళలకు అన్యాయం చేసినట్టే అవుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. మహిళలకు రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో వారి గొంతుకను మరింత బలంగా వినిపించేందుకు అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పాలసీలు, నిర్ణయాల్లో మరింత క్రియాశీల భాగస్వాములవుతారని, అప్పుడే 'వికసిత్ భారత్' దిశగా సాగే ప్రయాణం బలపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని, ఈ నేపథ్యంలో చట్టసభల్లో కూడా వారి ప్రాతినిధ్యం, భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 16 నుంచి జరిగే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'నారీశక్తి వందన్ అధినియం' సవరణలను ఆమోదించాలని, రిజర్వేషన్ల విషయంలో ఇంకా ఆలస్యం తగదన్నారు. భారతీయ కుమార్తెలు తమకు చట్టబద్ధంగా దక్కాల్సిన వాటి కోసం అనంతకాలం వేచి ఉండాలని కోరలేమని ప్రధాని మోదీ అన్నారు. 'మన చట్టసభల్లో మహిళల గొంతుక బలంగా మారినప్పుడే.. దేశ ప్రజాస్వామ్యం మరింత ధ్రుడంగా అవుతుంది' అని పేర్కొన్నారు. రాబోవు పార్లమెంట్ సమావేశాలకు, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం దేశ నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళలు ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా ఈ చారిత్రక పార్లమెంట్ సమావేశాల్లో పాలుపంచుకొనేలా ప్రోత్సహిస్తూ అందరూ తమ స్థానిక ఎంపీలకు లేఖలు రాయాలని అభ్యర్థించారు. వారు చేయబోయే పని ప్రభావం శతాబ్దాల పాటు నిలిచిపోతుందని గుర్తు చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించేందుకు పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా మహిళల్లో ఉత్సాహాన్ని గమనించానన్నారు.

### ఏకాభిప్రాయం ఉన్నా..

మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై ప్రస్తుతమే కాకుండా అనేక దశాబ్దాలుగా ఏకాభిప్రాయం ఉందని మోదీ పేర్కొన్నారు. గత 3-4 దశాబ్దాలుగా చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రయత్నాలు జరిగాయని, అయితే అవి పూర్తిగా ఫలించలేదన్నారు. కొన్ని సందర్భాల్లో చాలా దగ్గరగా వచ్చి కూడా దూరంగా ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. 'దురదృష్టవశాత్తూ ఎల్లప్పుడూ ఏకాభిప్రాయం ఉన్న విషయం.. ఎన్నడూ ఒక తార్కిక ముగింపునకు రాలేకపోయింది' అని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జనాభాలో సగం మంది ఉన్న నారీశక్తి ఆకాంక్షలకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

### వచ్చే ఏడాది హరిద్వార్‌లో కుంభమేళా

ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనమిక్ కారిడార్ ఉత్తరాఖండ్ అభివృద్ధికి అన్ని విధాలుగా మంచి ఊపునిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో కుంభమేళా జరగనుందని, ఈ కార్యక్రమాన్ని ఆధ్యాత్మికంగా, పరిశుభ్రంగా జరుపుకునేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. 213 కిలోమీటర్ల ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనమిక్ కారిడార్.. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఆరు గంటల నుంచి రెండున్నర గంటలకు తగ్గిస్తుంది. ప్రధాన పర్యాటక, ఆర్థిక కేంద్రాలకు మెరుగైన కనెక్టివిటీతో పాటు కొత్త వాణిజ్య అవకాశాల సృష్టి ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి బలోపేతంలో కీలక పాత్ర పోషించనుంది.

### అది దేశ ప్రజల సామూహిక ఆకాంక్ష..

2029 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలనేది దేశ ప్రజల సామూహిక ఆకాంక్ష అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా రిజర్వేషన్ల చట్టం ఆమోదం పొందిందని, ఇక ఆలస్యం లేకుండా 2029 ఎన్నికల్లో దాన్ని అమలు చేసేందుకు అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి మద్దతివ్వాలని ఆయన కోరారు. ఢిల్లీ-డెహ్రాడూన్ ఎకనమిక్ కారిడార్‌ను ప్రధాని మోదీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. 'నారీశక్తి వందన్ అధినియం సవరణ బిల్లుకు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని నేను ఈ రోజున, దేవభూమి (ఉత్తరాఖండ్) నుంచి మరోసారి అభ్యర్థిస్తున్నాను' అని పేర్కొన్నారు. 2029 నాటికి మన దేశ జనాభాలో సగమైన మహిళలకు వారి న్యాయమైన హక్కులు అందేలా చూస్తామన్నారు. తన ప్రసంగం ప్రారంభానికి ముందు అంబేడ్కర్ జయంతి సందర్భంగా దేశ ప్రజలందరి తరపున నివాళులర్పించారు. పేదలు, అణగారిన వర్గాలు, దోపిడీకి గురైన వారికి న్యాయమైన వ్యవస్థను అందించేందుకు అంబేడ్కర్ తన జీవితాన్ని అంకితం చేశారన్నారు.

# హోర్ముజ్ స్వేచ్ఛగా, భద్రంగా ఉండాలి

## ఫోన్ చర్చల్లో ప్రధాని మోదీ, ట్రంప్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14:** హోర్ముజ్ జలసంధి స్వేచ్ఛగా, భద్రమైన రవాణాకు వీలు కల్పించేలా ఉండాలని ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నొక్కిచెప్పారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నివారణ తక్షణ అవసరమని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మోదీకి ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడారు. సుమారు 40 నిమిషాల పాటు జరిగిన సంభాషణలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, హోర్ముజ్ జలసంధి, భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు, ఒప్పందాలపై చర్చించారు. ఇరాన్-అమెరికా చర్చలు విఫలమవడం, హోర్ముజ్‌ను అమెరికా దిగ్బంధించడం నేపథ్యంలో ట్రంప్, మోదీ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ చర్చల అనంతరం భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ వివరాలు వెల్లడించారు. త్వరలోనే భారత్-అమెరికా మధ్య ఇంధన రంగం సహా పలు అంశాలపై భారీ ఒప్పందాలు కుదరనున్నాయని, అవి చాలా ముఖ్యమైనవని తెలిపారు. అయితే ఆ ఒప్పందాల వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. జలసంధి మూసివేతతో ఇరాన్ మొత్తం ప్రపంచాన్ని బందీ చేసిందని, ఆ జలసంధిని తెరవడానికి అమెరికా ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అది భారత్ సహా ప్రపంచం మొత్తానికి ప్రయోజనం కలిగిస్తుందన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వచ్చే నెలలో భారత్‌లో పర్యటించి, కీలక అంశాలపై చర్చలు జరుపుతారన్నారు. ఇక ట్రంప్ తన ఫోన్ కాల్ చివరిలో "మీకో విషయం చెప్పాలి. మీరంటే మా అందరికీ ఎంతో ఇష్టం" అని మోదీకి చెప్పారని సెర్గియో గోర్ వెల్లడించారు. "మిత్రుడు ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ అంశాల్లో భాగస్వామ్యం, సంబంధాల బలోపేతంపై సమీక్షించాం. పశ్చిమాసియాలో పరిస్థితిపై.. హోర్ముజ్‌ను తెరిచి, భద్రంగా ఉంచాల్సిన అవసరంపై చర్చించాం" అని మోదీ ఎక్స్‌లో తెలిపారు.

# బిహార్ కొత్త సీఎం సమ్రాట్ చౌదరి!

## నేడు ఉదయం 11 గంటలకు ప్రమాణం .. సీఎం పదవికి నితీశ్ రాజీనామా

## డిప్యూటీ సీఎం పదవి తీసుకోవటానికి నితీశ్ కుమారుడు నిశాంత్ విముఖత

**పాట్నా, ఏప్రిల్ 14:** బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా బీజేపీ నేత సమ్రాట్ చౌదరి బుధవారం ప్రమాణం చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం సమావేశమైన బీజేపీ శాసనసభాపక్షం ఆయనను తమ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్, పార్టీ నేతలు బీఎల్ సంతోష్, వినోద్ తావ్డే, కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతరం, అసెంబ్లీ సెంట్రల్‌హాలులో ఎన్డీఏ శాసనసభాపక్షం భేటీ జరిగింది. బీజేపీ, జేడీయూ తదితర కూటమి పార్టీల ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తమ నేతగా సమ్రాట్ చౌదరి పేరును ఖరారు చేశారు. సమావేశంలో ఉన్న నితీశ్‌కుమార్ పూలదండ వేసి సమ్రాట్‌ను అభినందించారు. ఈ సమయంలో, నితీశ్‌కు సమ్రాట్ చౌదరి పాదాభివందనం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. అంతకుముందు, సీఎం నితీశ్ కుమార్ క్యాబినెట్‌ను సమావేశపర్చారు. తాను రాజీనామా చేయనున్నట్లు తెలిపి.. క్యాబినెట్ రద్దుకు సిఫార్సు చేశారు. రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అతా హస్‌నైన్‌ను లోక్‌భవన్‌లో కలిసి రాజీనామా లేఖను అందజేశారు. అనంతరం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ.. 'బిహార్ ప్రజల కోసం చాలా పని చేశాను. సీఎం పదవిని వీడాలని ఇటీవల నిర్ణయించుకున్నా. దీంట్లో భాగంగా గవర్నర్‌కు రాజీనామా లేఖను సమర్పించా. కొత్త ప్రభుత్వానికి నా సంపూర్ణ మార్గదర్శకత్వం, సహకారం ఉంటుంది' అని తెలిపారు.

### మరింత అభివృద్ధి దిశగా: సమ్రాట్

బీజేపీ, ఎన్డీఏ నేతగా ఎన్నికైన నేపథ్యంలో సమ్రాట్ చౌదరి.. బీజేపీ రాష్ట్ర ఇంచార్జి వినోద్ తావ్డేతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తాను సిద్ధమని తెలియజేశారు. కొత్త సీఎంగా ప్రమాణానికి సమ్రాట్ చౌదరిని గవర్నర్ ఆహ్వానించారు. బుధవారం ఉదయం 11 గంటలకు సమ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని లోక్‌భవన్ ఒక ప్రకటనలో తెలిపింది. సమ్రాట్ చౌదరితోపాటు కొందరు మంత్రులు కూడా ప్రమాణం చేసే అవకాశం ఉందని, వచ్చే నెలలో క్యాబినెట్ విస్తరణ ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద, బిహార్‌లో బీజేపీ సారథ్యంలో తొలి ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సమ్రాట్ చౌదరి ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. 'రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రధాని మోదీ, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ మార్గదర్శకత్వంలో బిహార్‌ను మరింత అభివృద్ధి, మెరుగైన పాలన దిశగా నడిపిస్తా' అని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ పవర్ ప్లాంట్‌లో పేలిన బాయిలర్

## 13మంది కార్మికుల మృతి, మరో 21 మందికి గాయాలు

**శక్తి (ఛత్తీస్‌గఢ్), ఏప్రిల్ 14:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర దుర్ఘటన చోటుచేసుకుంది. శక్తి జిల్లా సింఘితరాయ్‌లో ఉన్న వేదాంత లిమిటెడ్ పవర్ ప్లాంట్‌లో మంగళవారం బాయిలర్ పేలుడు కారణంగా 13 మంది కార్మికులు దుర్మరణం చెందారు. ఈ ఘటనలో మరో 21 మందికి గాయాలయ్యాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పవర్ ప్లాంట్‌లోని బాయిలర్ ట్యూబ్‌లో మంగళవారం మధ్యాహ్నం పేలుడు సంభవించింది. పేలుడుకు సంబంధించిన సమాచారం అందగానే స్థానిక పరిపాలనా అధికారులు, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలకు ఉపక్రమించారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటన అత్యంత విషాదకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్టు రాయ్‌పూర్‌లో పాత్రికేయులతో సీఎం అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు.

# రేపట్నుంచీ 3 రోజులపాటు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

**రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే అందుకు364 మంది సభ్యుల మద్దతు కావాలి**

**ఎన్డీయే కూటమి ఎంపీలు 293 మందే**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 :** మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌కు సంబంధించిన బిల్లులను ఆమోదించేందుకు గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలయ్యేంతవరకూ ఈ నిర్ణయాన్ని పక్కన పెట్టాలని, 2011 జనగణన ప్రకారం డీలిమిటేషన్ చేయకూడదని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో.. ప్రత్యేక సమావేశాలు సవ్యంగా జరిగే పరిస్థితులు కనపడట్లేదు. నియోజకవర్గాల పునర్విభజనకు, మహిళా రిజర్వేషన్‌కూ ముడిపెట్టడంతో.. ఈ రెండింటినీ మోదీ ప్రభుత్వం ఏ విధంగా గట్టెక్కించగలదా అని పరిశీలకులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. 2027 జనగణన తర్వాత డీలిమిటేషన్ చేసి, ఆ తర్వాత మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని తొలుత నిర్ణయించిన మోదీ ప్రభుత్వం.. ఇప్పుడు హడావుడిగా 2011 జనగణన ప్రకారమే డీలిమిటేషన్ చేసి మహిళా రిజర్వేషన్‌ను 2029 లోక్ సభ ఎన్నికలనుంచి అమలుచేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే.. తమకు మహిళా రిజర్వేషన్‌పై అభ్యంతరం లేదని, డీలిమిటేషన్ వల్ల మాత్రం రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీనిపై సంయుక్త కార్యాచరణకు విపక్షాలన్నింటితో సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈమేరకు.. బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగే సమావేశంలో డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీల నేతలు పాల్గొననున్నారు. 2021 జనాభా లెక్కలు పూర్త.యిన తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలని ఇప్పటికే ఆప్, ఆర్జేడీ, డీఎంకే పార్టీలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. కాగా ప్రతిపక్షాల మద్దతు లేకుండా రాజ్యాంగ సవరణ బిల్లులు ఆమోదం పొందడం కష్టమని తృణమూల్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ చెప్పారు. రాజ్యాంగ సవరణ ఆమోదం పొందడానికి 364 ఓట్లు అవసరం కాగా ఎన్డీఏకు 293 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో.. కొన్ని ప్రతిపక్ష పార్టీలను ఒప్పించడానికి, చీల్చడానికి, గైర్హాజరు చేయించడానికి మోదీ శిబిరం తీవ్ర యత్నాలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు.. బీజేపీ, తెలుగుదేశం సహా ఎన్డీఏకి చెందిన అన్ని పార్టీలూ తమ సభ్యులకు విప్ జారీ చేశాయి. ఈ పార్టీలకు చెందిన మహిళా నేతలందర్నీ లోక్ సభ గ్యాలరీకి రప్పిస్తున్నారు.

# అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చలు!

**ఇస్లామాబాద్ వేదికగానే ఇరాన్-అమెరికా శాంతి చర్చలు**

**ఆ దిశగానే ట్రంప్ సంకేతాలు**

**ఇంకా ధ్రువీకరించని ఇరాన్**

**ఏర్పాట్లు చేస్తున్న పాకిస్థాన్**

**హోర్ముజ్ జలసంధిలో కొనసాగుతున్న అమెరికా నిర్బంధం**

**ఇరాన్ పోర్టులకు సంబంధం లేని నౌకల రవాణాకు అనుమతి**

**పలు ఇరాన్ నౌకలు వెనక్కి!**

వాషింగ్టన్/టెహ్రాన్/దుబాయ్, ఏప్రిల్ 14: అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చల కోసం రంగం సిద్ధమవుతోంది. లేదులేదంటూనే ఇరువర్గాలు కూడా సమావేశానికి సిద్ధమవుతున్నాయి. రెండు రోజుల్లో రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని, అదీ పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే జరగొచ్చని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. శాంతి చర్చలు కొనసాగించేందుకు పాకిస్థాన్ అటు అమెరికాతో, ఇటు ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందని, రెండో దఫాకు ఏర్పాట్లు కూడా చేస్తోందని పాక్ దౌత్యవర్గాలు వెల్లడించాయి. శాంతి చర్చల అంశంపై పాకిస్థాన్‌తో జరుగుతున్న సంప్రదింపులను ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ ధ్రువీకరించింది. అయితే రెండో దఫా చర్చల కోసం వెళ్లే అంశంపై ఇరాన్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది. ఈ వారం చివరిలో ఇస్లామాబాద్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య మరో దఫా చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయని అమెరికా దౌత్యవర్గాలను ఉటంకిస్తూ.. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రచురించింది. ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ఏప్రిల్ 22వ తేదీన ముగియనుంది. ఆలోగానే రెండో దఫా చర్చలు జరిగి, ఏదో ఒక ఫలితం వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. ఇస్లామాబాద్‌లో తొలి దఫా శాంతి చర్చలు విఫలమైన తర్వాత.. తదుపరి చర్చలు స్విట్జర్లాండ్‌లోని జెనీవా వేదికగా జరగవచ్చని ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో పాకిస్థాన్‌లోనే రెండో దఫా చర్చలు జరిగే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. ఇస్లామాబాద్ శాంతిచర్చల వైఫల్యం, తదుపరి చర్చలపై ప్రశ్నించగా.. "మీరు అక్కడే ఉండండి. నిజంగానే రెండు రోజుల్లో ఏదో పెద్ద అంశమే జరగబోతోంది. మేం అక్కడికి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉంది" అని ట్రంప్ చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చాలా అద్భుతంగా పనిచేస్తున్నారంటూ ప్రశంసించారు. ఇస్లామాబాద్ వేదికగా జరిగిన తొలిదఫా చర్చల్లో ఇరాన్ అణు కార్యక్రమం నిలిపివేతపై ఏకాభిప్రాయం వచ్చినా.. అది ఎన్నేళ్లపాటు అన్నదానిపై చిక్కుముడి పడిందని దౌత్యవర్గాలు తెలిపాయి. కనీసం 20 ఏళ్లపాటు అణు కార్యక్రమం నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా.. ఐదేళ్లపాటు ఆపివేసేందుకు సిద్ధమని ఇరాన్ పేర్కొన్నదని వివరించాయి. ఇక ఇరాన్ శుద్ధి చేసిన 450 కిలోల యురేనియంను అప్పగించాలని అమెరికా కోరితే.. దాన్ని తక్కువ గాఢతకు మార్చి అణు రియాక్టర్లలో వినియోగించుకుంటామని ఇరాన్ పేర్కొందన్నాయి.

### లెబనాన్ శాంతి చర్చలు ప్రారంభం!

లెబనాన్‌లో శాంతి నెలకొల్పేందుకు అమెరికాలోని వాషింగ్టన్ వేదికగా లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య చర్చలు ప్రారంభమయ్యాయి. అమెరికాలోని ఇజ్రాయెల్ రాయబారి యెచీల్ లీటర్, లెబనాన్ రాయబారి నడా హమాదే మోవాద్, లెబనాన్‌లోని అమెరికా రాయబారి మైఖేల్ చర్చల్లో పాల్గొంటున్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నిలిపివేత, హెజ్బొల్లా నిరాయుధీకరణపై చర్చలు జరుగుతున్నాయి.

### హోర్ముజ్ దాటిన 5 నౌకలు!

అమెరికా దిగ్బంధం మధ్య మంగళవారం ఐదు చమురు ట్యాంకర్ నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటాయి. నౌకల ట్రాకింగ్ సంస్థలు కెప్లర్, ఎల్ఎస్ఈజీ ఈ వివరాలను వెల్లడించాయి. ఈ నౌకల్లో రెండు అరేబియా సముద్రం నుంచి హోర్ముజ్ దాటి పర్షియన్ గల్ఫ్‌లోకి రాగా, మిగతా మూడు హోర్ముజ్‌ను దాటాయని తెలిపాయి. ఈ నౌకలన్నీ ఇంతకుముందు ఇంతకుముందు ఇరాన్, రష్యా చమురును సరఫరా చేసి.. అమెరికా ఆంక్షలకు గురైనవే కావడం గమనార్హం. ఇప్పుడు మాత్రం అవి ఇరాన్ పోర్టులకు కాకుండా గల్ఫ్‌లోని ఇతర దేశాలకు వెళుతున్నట్టు చూపడంతో అమెరికా దిగ్బంధం నుంచి తప్పించుకున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. పనామా జెండాతో ఉన్న 'పీస్ గల్ఫ్' నౌక యూఏఈలోని హమ్రియా పోర్టుకు, మురళీకిషన్ నౌక ఇరాక్‌కు వెళుతున్నట్టుగా చూపుతూ హోర్ముజ్ దాటాయి. వీటిలో చైనా నుంచి వచ్చిన మురళీకిషన్ నౌక ఇరాన్‌కు చెందిన ఖెష్మ్ దీవి వైపు వెళుతున్నట్టు ట్రాకింగ్ సంస్థలు తెలిపాయి. ఇక దుబాయ్‌లోని షార్జా నుంచి బయలుదేరిన 'రిచ్ స్టారీ', ఇరాన్‌కు చెందిన బందర్ ఇమాన్ పోర్టు నుంచి బయలుదేరిన 'క్రిస్టియానా', ఇరాన్ బుషెహర్ పోర్టు నుంచి బయల్దేరిన 'ఎల్పిస్' ట్యాంకర్లు హోర్ముజ్ జలసంధిని దాటాయి. కాగా, హోర్ముజ్ దాటి వచ్చిన ఆరు ఇరాన్ సంబంధిత నౌకలను వెనక్కి తిప్పి పంపినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పదుల కొద్దీ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు, 10 వేల మందికిపైగా సైన్యంతో దిగ్బంధాన్ని అమలు చేస్తున్నామని తెలిపింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...


# మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు రుణపడి ఉంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఖమ్మం క్రాస్ రోడ్ కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభా వేదికపై ఏర్పాటు చేసిన డా, బీఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన, బడుగు, బలహీన, వెనుకబడిన, మైనార్టీల వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం సూర్యాపేట జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టిందని, తొండ, చిలుకూరు, గడ్డిపల్లి లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం ఒక్కొక్క స్కూల్ కు రూ. 200 కోట్ల ఖర్చు చేస్తుందని వివరించారు. అదే విధంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ కె నరసింహ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, గొప్ప మహానీయుడు, అని కొనియాడారు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలతో పాటు స్త్రీలకు కూడ అనేక హక్కులు కల్పించారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ఈ స్థానంలో ఉన్నానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని మహిళా రిజర్వేషన్లు, మహిళలు చదువుకోవడానికి కూడా అనేక అవకాశం కల్పించారన్నారు. ల అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతులు అందజేశారు. తదుపరి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక (99) రోజుల కార్యక్రమంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత గురించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా రవాణా అధికారి రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి తదుపరి ఫ్లెక్సీలు, చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, జిల్లా అధికారులు, సూర్యాపేట తాసిల్దార్ కృష్ణయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రెసిడెంట్ గుడిపూడి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ కృష్ణ బంటు, నాయకులు , చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రాములు, డాక్టర్ రామ్మూర్తి, పల్లెటి లక్ష్మణ్, టిఎస్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళులు.




**ప్రజా దీవెన,కోదాడ:** అంబేద్కర్ ఆశయాలను సాధించడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. మంగళవారం కోదాడ మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ . ప్రస్తుతం మనం అనుభవించే రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ త్యాగం తోనే అని అంబేద్కర్ దేశానికి చేసిన సేవను స్మరించారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని అంబేద్కర్ త్యాగాలను కొనియాడారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లిమల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, పలు వార్డుల కౌన్సిలర్లు, వంగూరి గోపి సీమ నరేష్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ గంధం బాలేంద్రమ్మ పాండు తుమ్మల నాగేంద్ర కన్నయ్య, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన

# రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**






**ప్రజా దీవెన, తిప్పర్తి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేదవాడి చేతిలో బ్రహ్మాస్త్రమని రా ష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్ర ఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 135 వ జయంతిని పుర స్కరించుకొని మంగళవారం న ల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేం ద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆ ధ్వ ర్యంలో 70 లక్షల రూపాయల వ్య యంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పా టు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబే ద్క ర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాంస్య విగ్రహాలను ఆయన ఆవి ష్కరించారు. అంతేకాక 10 కోట్ల 7 5 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో మంత్రి మాట్లాడు తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళ ల ఓటు హక్కు , అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభి వృద్ధి చెందేందుకు చదువే ముఖ్య మని అన్నారని, ఆయనను స్ఫూ ర్తిగా తీసుకొని అందరూ చదువుకో వాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బడు గు, బలహీన వర్గాల సంక్షేమం కో సం అనేక అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను అమలు చేస్తున్నదని, వి ద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాలలను నిర్మిస్తున్నా మని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ఎల్బీసీ కాలనీలో నిర్మి స్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాలను ఈ డిసెంబర్ చి వరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చే తులమీదుగా ప్రారంభించే ఏ ర్పా టు చేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒకటి చొ ప్పున పబ్లిక్ స్కూల్ కూడా ఏర్పా టు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకు వెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ ము చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ముందుగా నియోజక వర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పా టు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పా ఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడి యం రెండు ఏర్పాటు చేయను న్న ట్లు మంత్రి వెల్లడించారు. తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం జరిగింద ని, లబ్ధిదారులకు 135 డబుల్ బె డ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 1 00 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొత్తం మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వనున్నామని తెలిపారు. అలా గే కోటి రూపాయల వ్యయంతో తి ప్పర్తి మండల కేంద్రంలో గ్రామపం చాయతీ భవనాన్ని నిర్మించడం జ రుగుతున్నదని, ఇటీవలే 5 మహి ళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొ నుగోలు కేంద్రాలను మంజూరు చే యడం జరిగిందని, రైతులు నాణ్య మైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమ లుతో పాటు, ప్రత్యేకించి పిల్లల చ దువు కోసం తన వంతు సహకరి స్తానని, అభివృద్ధితోపాటు ,విద్య అత్యంత అవసరం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరో విడత ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే తి ప్పర్తి మండల కేంద్రానికి మరో 100 ఇండ్లు మంజూరు చేస్తానని, తిప్ప ర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ కోసం 10 కోట్ల రూపాయల విడతలవారీ గా ప్రభుత్వం ద్వారా మంజూరు చే యించేందుకు ప్రయత్నిస్తానని తెలి పారు. ఏఎమ్మార్పీ కాలువలకు 45 0 కోట్ల రూపాయలతో లైనింగ్ చే పట్టడం జరుగుతుందని, అది పూ ర్తయితే మండలంలోని చివరి భూ ములకు కూడా సాగునీరు అందు తుందన్నారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మహి ళ లకు ఓటు హక్కు కోసం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అ న్నారు. గతంలో తమ ప్రభుత్వ హ యాంలో కేంద్రంలో మహిళ బిల్లు కోసం ప్రయత్నం చేయడం జరిగిం దని, యూపీఏ ప్రభుత్వ హయాం లోనే మహిళ బిల్లు కావాలని కోర డం జరిగిందని ,మహిళా బిల్లు కు తమ ప్రభుత్వ పూర్తి మద్దతు ఉం టుందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, అయితే దీని ద్వారా 50 శాతం సీట్లు పెరు గుతాయని, ఈ విషయంలో దక్షిణ భారత దేశానికి అన్యాయం జరి గిందని, మహిళా బిల్లు విషయ-ంమై రాష్ట్ర క్యాబినెట్లో ఇదివరకే చర్చిం చడం జరిగిందని, అవసరమైతే మ రోసారి చర్చిస్తామని, దక్షిణ భారత దేశం ద్వారానే సగం జిడిపి దేశా ని కి అందుతున్నదని అలాంటిది దక్షి ణ భారతదేశానికి అన్యాయం జర గకూడదన్నారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సామాజిక న్యా యానికి ప్రతీక అని, అణగారిన వ ర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృ షి చేశారని, విద్య ,స్త్రీ పురుష స మానత్వానికి కృషి చేశారని అ న్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూ ర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ప థకాల అమలులో ముందుకు తీ సుకు వెళుతున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద విద్యార్థుల కు చదువు, రిజర్వేషన్లు వచ్చాయ ని, సమానత్వం వైపు అందరు అ డుగు వేయాలని కోరారు. తిప్పర్తి జంక్షన్ సుందరీకరణ, సెంట్రల్ లై టింగ్ పనులు ప్రారంభించుకోవ డం సంతోషకరంగా ఉందని అన్నా రు. ఇదివరకు తిప్పర్తిలో నిర్వహిం చిన సమావేశంలో తీసుకున్న నిర్ణ యం ప్రకారం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదా రుల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చే యడం జరిగిందని, అలాగే మండ ల కేంద్రానికి 5 మహిళా సం ఘాల కు ఐకెపి కేంద్రాలను కేటా యించా మని, రైతులు నాణ్యమైన ధాన్యా న్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్ద తు ధర పొందాలని కోరారు. నల్గొం డ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూ రి రమేష్, సర్పంచు రజిత ,వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, తది తరులు మాట్లాడారు. రెవెన్యూ ఆ దనపు కలెక్టర్ జె. శ్రీని వాస్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ ర మేష్, ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ గణేష్ , డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, పాశం రామ్ రెడ్డి, ఇ తర ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా నే చిన్న రాష్టాల ఆవిర్భావం

నల్లగొండ: డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అం దువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పు రస్కరించుకొని నల్గొండ జిల్లా కేం ద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉ న్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాం స్య విగ్రహానికి పూలమాలవేసి ఘ నంగా నివాళు లర్పించారు. అనం తరం డిఈఓ కార్యాలయం వద్ద ఏ ర్పాటు చేసిన సమావేశంలో మం త్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాం గాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యే క గుర్తింపు తెచ్చుకున్నారని అన్నా రు. అంబేద్కర్ ఆశయాల సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభివృద్ధికి అ నేక కార్యక్రమాలు చేపట్టడం జరి గిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠ శాలను 13 కోట్ల రూపాయలతో అ భివృద్ధి చేయడమే కాకుండా ఇంట ర్ జూనియర్ కళాశాలను అభివృ ద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చే యడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవా లని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అ తీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నదని తెలిపా రు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పా టు చేసి అన్ని కులాల, మతాల వా రికి ప్రవేశం కల్పించడం జరుగుతు న్నదన్నారు. నియోజకవర్గానికి ఒక టి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీ టన్నిటి ద్వారా అందరూ చదువు కోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిప రిచి సుందరీకరించి అంబేద్కర్ స ర్కిల్ గా నామకరణం చేయనున్న ట్లు మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొం డ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస రెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చో ల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చై ర్మన్ జూకురి రమేష్, మాజీ జె డ్పి టిసి లక్ష్మయ్య, వివిధ దళిత సం ఘాల నాయకులు తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు. రె వె న్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీ నివా స్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన పు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషన ల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకు లు, తదితరులు, ఈ కార్యక్రమాని కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా విద్యా ర్థు లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.





# అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహణ

**కనగల్ :** మండల కేంద్రంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. "దళితుల ఐక్యవేదిక కమిటీ" ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు మేకల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారులు, దళిత సంఘాల నాయకులు, మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరై ప్రసంగించారు.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ,సామాజిక సమానత్వం సాధనలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని తెలిపారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుట్ట సతీష్ కుమార్ గౌడ్,ఎస్సై కే. రాజీవ్ రెడ్డి,=చూ మెంబర్ కూసుకుంట్ల రాజు రెడ్డి,సర్పంచులు నర్సింగ్ మురళీధర్




గౌడ్,కారింగు జానయ్య గౌడ్,కొండ రవళి అంజయ్య,వంపు నాగమణి జానయ్య,పోషమల్ల సురేష్, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, గోలి జగాల్ రెడ్డి,అనుప్ రెడ్డి,కమిటీ సభ్యులు కందుల వెంకన్న,వంగూరి నాగేంద్రబాబు,దుబ్బ నాగరాజు, కిన్నెర సురేష్,కొండ కోటేష్, న్యా కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీల, నాయకులు పోలే వెంకటాద్రి, కందుల మోహన్, దుబ్బ దేవేందర్, తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# జాప్యం లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరపాలి

## నల్లగొండ కలెక్టర్ బి చంద్రశేఖర్



**ప్రజా దీవెన తిప్పర్తి:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగో లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చం ద్రశేఖర్ కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. మంగళ వారం అయన నల్గొండ జిల్లా తి ప్పర్తి మండల కేంద్రంలోని మార్కె ట్ యార్డులో ఏర్పాటుచేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేసి ధాన్యం రాశు లను, రికార్డులను, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరా లు రికార్డుల ద్వారా తనిఖీ చేసి తెలుసుకున్నారు. వచ్చిన ధాన్యా న్ని సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లుల కు పంపించాలని, ఎక్కడ సమస్య రాకుండా చూడాలని తెలిపారు. ఈ రబీలో ధాన్యం కొనుగోలుకు గాను, జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటివరకు 286 కేంద్రాలు ప్రారంభించామని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీ సుకురావాలని, ఏలాంటి ఇబ్బం దులు లేకుండా రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల లో తూకం, తేమ కొలిచే యంత్రా లు, టార్పాలిన్లు అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మిల్లర్లు ధా న్యం అన్లోడ్ చేసుకునేందుకు ఇబ్బందులు సృష్టించకుండా మిల్లర్లతో సీజన్ కు ముందే మా ట్లా డడం జరిగిందని, అలాగే ఎప్పటి కప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని, ధాన్యం విషయంలో రైతు లకు ఇబ్బంది లేకుండా మిల్లర్లు వెం టనే దించుకోవాలని ఆయన విజ్ఞ ప్తి చేశారు. రైతులకు మిల్లులలో ఎ లాంటి ఇబ్బంది కలగకుండా ఒక అ ధికారిని నియమించడం జరిగిం దని, సాంకేతిక సిబ్బంది కూడా అం దుబాటులో ఉంటారని, ఎక్కడైనా ధాన్యంలో తూకం, తాలు, తరుగు వంటి సాంకేతిక సమస్యలు వచ్చినట్లయితే ఈ బృందం తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమస్యను పరి ష్కరించే చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. సంబంధిత వ్యవ సాయ విస్తరణ అధికారులు తనిఖీ చేసిన అనంతరం ఎక్కడైనా నా ణ్యత ప్రమాణాలకు అనుకూలంగా లేని ధాన్యం ఉ న్నట్లయితే వాటిని తూర్పారబట్టించడం, తేమలేకుండా ఎండపెట్టించడం వంటివి జరుగుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా క లెక్టర్ తిప్పర్తి లోనే డబుల్ బెడ్ రూ మ్ ఇండ్లను పరిశీలించి పెండింగ్ లో ఉన్న



పనులు అన్నిటిని వెంట నే పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ ను ఆదేశిం చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,స్థానిక సంస్థల ఇం చా ర్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కు మార్ తదితరులు జిల్లా కలెక్టర్ వెం ట ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**శాలిగౌరారం, ఏప్రిల్ 14:** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా శాలిగౌరారం మండలం లో ఎంఆర్ పి ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి మందుల సైదులు, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహా, కందాల సమరం రెడ్డి, అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాటిపాముల జానయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బట్ట శ్రీను, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు కిరణ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తుంగతుర్తి మండలంలో ఘనంగా అంబేద్కర్135 వ జయంతి



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** భారత రాజ్యాంగ నిర్మాత భారత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు తుంగతుర్తి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు, ఈ మేరకు వివిధ రాజకీయ పార్టీలు ,ప్రజా సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు, ఆయన సేవలను పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన అతి కొద్ది మందిలో అంబేద్కర్ ఒకరిని అన్నారు, అంతేకాక భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనిక నాయకుడు అంబేద్కర్ అని అన్నారు, దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతోపాటు మహిళా సాధికారతకు, కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన సేవ మరువలేమని అన్నారు, ఆయన రచించిన రాజ్యాగం లోని ఆర్టికల్ 3 వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు, అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని సమానత్వం న్యాయం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు, సమాజంలో ప్రతి ఒక్కరు ఐక్యత, సౌభ్రాతృత్వం, పెంపొందించేందుకు అంబేద్కర్ చూపిన దారిలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని రమేష్ గౌడ్ గోపగానీ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు మల్లెపాక రవీందర్, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, వెటర్నరీ హాస్పిటల్లో పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ అన్నారం గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శుల తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# గుడిబండ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజా దీవెన కోదాడ:** మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధ్యక్షులు సోంబంగు గాంధీ అధ్యక్షతన మంగళవారం,రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల, పిడిత ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి. వరప్రసాద్ రెడ్డి , గుడిబండ సర్పంచ్ మందుల.నాగయ్య లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారుమాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మరియు మహిళ అభివృద్ధి కోసం, అందరికీ సమానమైన విద్యను అందించాలని దేశ పౌరులు విద్య ద్వారా జ్ఞానాన్ని అభ్యసించాలని, దేశ ప్రజలు రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను హక్కులను పొందుకొని ఆర్థిక స్థితిగతులను పెంచుకుంటూ ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ దేశ పురోగతిని సాధించడానికి భారత రాజ్యాంగం ఎంతో దోహదపడుతుందని రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల ద్వారా ఈనాడు రిజర్వేషన్ల ద్వారా ఎస్ టి ఎస్ సి సామాజిక వర్గాలు కూడా ఉన్నతమైన పదవులను స్వీకరించడానికి దోహదపడిన రాజ్యాంగాన్ని కొనియాడారు. సర్పంచ్ మందుల నాగయ్య మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ద్వారా నేడు గ్రామ సర్పంచిగా గ్రామంలో ఉన్నతమైన పదవిని స్వీకరించడానికి అంబేద్కర్ గారు కల్పించిన రాజ్యాంగ ఫలితమేనని, నేడు ఉన్న భారతదేశ పౌరులందరూ విద్య ద్వారా ఆర్థిక పురోగతిని సాధిస్తూ , నేటి పోటీ ప్రపంచానికి సిద్ధంగా ఉండాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయసింహా రెడ్డి కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల నరసింహారెడ్డి , ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సురవరపు వంశీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ , పులి గామయ్య , పోయిలపంగు బిక్షం మాదాసు శ్రీను,పులి బాబు, దార ప్రేమ్చంద్ ,పులి ఇస్సాకు, కలకొండ కర్ణాకర్, మాదాసు నాగరాజు, పులి ప్రసాదు, రత్నాకర్, నాగయ్య, బ్రహ్మం, రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ద్వారా ప్రజల జీవితాలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

**ప్రజా దీవెన,కోదాడ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయటం వలన ప్రపంచ ఖ్యాతి పొందారని దానితోపాటు ప్రజల జీవితాలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని మాజీ ఎస్సై పులి వెంకటేశ్వర్లు అన్నారు మండల పరిధిలోని గుడిబండ గ్రామములో అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేది భారత రాజ్యాంగం మాత్రమేనని గుర్తు చేశారు ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించినట్లయితే దేశాభివృద్ధి వారి కుటుంబం అభివృద్ధి చెంది సమాజంలో గౌరవం లభిస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని తెలిపారు సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు నేటి యువత ఆయన ఆశయాలను సాధించిన నాడే ఆయనకి మనం ఇచ్చే ఘన నివాళ్ళని గుర్తు చేశారు అంబేద్కర్ జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ప్రసంగించినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి శ్రీను ఎమ్మార్పీఎస్ కోదాడ మండలం మాజీ అధ్యక్షులు పులి రాజారావు కోదాడ పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ హసన్ అలీ, మాజీ వార్డ్ మెంబర్ కుక్కడపు నాగరాజు, గుడిబండ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ బహుద్దిన్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఓ.రమాదేవి, పులి అనిత మాదిగ ఉద్యోగస్తుల సంఘ నాయకులు పులి నరసింహారావు బచ్చయ్య మాతంగి శ్రీను, పులి మైసయ్య, రా. వెంకటేశ్వర్లు ,అంగన్వాడీ టీచర్ నాగమణి ఉపేందర్ బాబు కలకొండ ఉపేందర్ సుధాకర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలజీవితలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్



**ప్రజా దీవెన, కోదాడ:** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజల జీవితాలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం అని నిరూపించిన అంబేద్కర్ కు మనమందరం రుణపడి ఉంటామని తొగర్రాయి గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య అన్నారు మండల పరిధిలోని తొగరాయి గ్రామములో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా పాలకవర్గంతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని ఉద్బోధించారు. ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రులు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని అన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం రావడానికి మనమందరం ఇంకా కృషి చేయాలని, హక్కుల కోసం అందరూ బాధ్యత వహించాలని, విద్య ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వరి శ్రీను వార్డు నెంబర్లు పులి సంధ్యా నాగమ్మ వీరయ్య నరేష్ వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ పైడిమర్రి మదన్మోహన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలీసులోచన్రావు పంచాయతీ కార్యదర్శి అవినాష్ వెంకయ్య మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు ఆనం నాగరాజు ఏడుకొండలు సునీత గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చీకటి భారతీయానికి వెలుగునిచ్చిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అంజి యాదవ్



**ప్రజా దీవెన,కోదాడ,:** ప్రపంచ మేధావి, న్యాయ శాస్త్ర కోవిదుడు, భారత రాజ్యాంగ రూపశిల్పి, చీకటి భారతీయానికి వెలుగునిచ్చిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్త్రీలకు సమాన హక్కుల కోసం పోరాట చేసిన వీరుడు, రాజ్యాంగ నిర్మాత, భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రివర్యులు, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ దార్శనికుడు, సంఘ సంస్కర్త, విధ్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. సమతావాది, స్వతంత్ర సమరయోధుడు, మన చేతులకు యుద్ధం – వేళ్ళకు పోరాటం నేర్పిన మహనీయులు భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదుగుల రాహుల్( గుండు), కతిమాల వెంకన్న,, మాతంగిగగన్ తేజ్, శ్రీకాంత్, నవీన్, మల్లేష్, మాధంగిసురేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రోమో రన్‌లో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలి



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ఆ ధ్వర్యంలో మే 3వ తేదీన నల్గొండ లో నిర్వహించనున్న "నల్గొండ ప్రో మో రన్" లో ప్రజలందరూ పెద్ద సం ఖ్యలో పాల్గొనాలని సొసైటీ జనర ల్ సెక్రటరీ మగ్గరి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. రన్నింగ్ మరియు ఫిట్నె స్ ప్రాధాన్యతను ప్రజల్లో విస్తృతం గా ప్రచారం చేయడం, అలాగే జూ న్ 7న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ వద్ద జరగనున్న తెలంగాణ రన్ 20 26 కార్యక్రమాన్ని తెలంగాణ అం తటా విస్తరించేందుకు భాగంగా తె లంగాణ రన్ టూర్ లో రాష్ట్రంలోని పలు నగరాల్లో ఇలాంటి ప్రోమో ర న్స్ నిర్వహిస్తున్నామని ఆయన తె లిపారు. ఈ కార్యక్రమానికి నల్గొండ వాకర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ పార్ట్నర్‌గా భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, మరింత మం ది రన్నర్స్ మరియు ఫిట్నెస్ ప్రేమి కులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రన్ ఈవెంట్స్ లో పాల్గొనే వారు 8 రోజుల ముందే గూగుల్ ఫామ్ నింపాలి 25న చివరి తేదీ కావున గూగుల్ ఫామ్ ఫీల్ చేసి పే రు నమోదు చేసుకోగలరు. ఈ కా ర్యక్రమంలో సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ తరఫున మగ్గరి శ్రీనివాస్, రాఘవ్ సంకోజు నల్గొండ వాకర్స్ అసోసియేషన్ తరఫున బండారు ప్రసాద్, ఐతీ పుల్లా రావు, ఇండియ న్ మెడికల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ (మాజీ ) శౌరయ్య, బీ మార్జున్ రెడ్డి, కట్టా వెంకటరెడ్డి . శంభు, పవన్, భావన శ్రీనివస రా వ్ కెసిఆర్, కీసరి శ్రీనివాస రెడ్డి, భ జ రంగ్ పలువురు ముఖ్యులు, నల్గొండ అథ్లెట్లు, నల్గొండ ఇూూ శివరాం రెడ్డి గారు రన్నెర్స్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్ వాకర్స్ అసోసియే షన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, స్థానిక సి ఐలు, ఎస్ ఐ లు పా ల్గొ న్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ప్రజా దీవెన, నల్గొండ టౌన్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో మర్రిగూ డ బైపాస్ రోడ్డు వద్ద, అదే విధంగా డీఈఓ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంత రం అంబేద్కర్ భవన్ లో పెరిక క రణ్ జయరాజ్ ఏర్పాటుచేసిన స హ పంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంచ ర్ల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశ య సిద్ధికి అందరూ కృషి చేయా లని. అంబేద్కర్ ఆశయాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని అ న్నారు. నల్లగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్ యాద వ్, బొర్ర సుధాకర్, జిల్లా గ్రంథాల య సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మా జీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివా స్, నగర పార్టీ అధ్యక్షులు భువన గిరి దేవేందర్, మాజీ ఎంపీపీ కరీం పాష, బొజ్జ వెంకన్న మాజీ జడ్పీ టీ సీ తుమ్మల లింగస్వామి, కొండూ రు సత్యనారాయణ కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, దొడ్డి రమే ష్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, స్వాతి రా జశేఖర్, బాణావత్ స్టీప్లా, జ మాల్ ఖాద్రి సర్పంచ్ లు పెరుమళ్ళ వేణు తీగల యాదయ్య... కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయి త గొని యాదయ్య, పెండ్యం ధనుంజ య, మాతంగి అమర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, బీపంగి యాదయ్య గంజి రాజేందర్, సహపంకి భోజ నంలో సిపిఎం నాయకులు హషం, వీరారెడ్డి భాషపాక హరికృష్ణ కత్తు ల జగన్, ఠాగూర్ నరేందర్ సన్నీ ర వి ప్రసాద్ స్వామి నాగరాజు తదిత రులు పాల్గొన్నారు.



# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల



**ప్రజా దీవెన, కోదాడ:** మండల పరిధిలోని పొగరాయి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఉప సర్పంచ్ అమరబోయిన ఉమా శ్రీనివాస్ కోదాడ టిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రావణ్ కుమార్, రెవిన్యూ శాఖ ఉద్యోగి రేమిడి జానకి రామ్ రెడ్డి పొగడ్డా ఈ వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పైడిమర్రి మదన్ మోహన్ రావు , మాజీ సర్పంచ్ పల్లె శ్రీను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము స్వేరోస్ నాయకులు చెడపంగు రవికుమార్, లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంశ్రీలో బిఆర్ఎస్ నాయకులు బాలేబోయిన వేలాద్రి వార్డు మెంబర్లు కొండపల్లి నాగమణి, కుక్కడపు చిన్న వీరయ్య, బాలేబోయిన నరేష్,పోతురాజు నాగేశ్వరరావు, ఆర్టిఐ మండల అధ్యక్షులు బాలేబోయిన రామారావు, మాజీ అధ్యక్షులు మంద శంబయ్య, స్వేరోస్ మాజీ అధ్యక్షులు యలమర్తి వెంకటేశ్వర్లు, నేలమర్రి యాకోబు, యూత్ అధ్యక్షులు దాసరి నాగేంద్ర బాబు, కొండపల్లి శ్రీకాంత్, అంబేద్కర్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో శనగల రాధాకృష్ణ దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదానం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు

# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం



**ప్రజా దీవెన, కోదాడ:** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజల జీవితాలలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డా, బీఆర్ అంబేద్కర్ అని గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు మండల పరిధిలోని గుడిబండ గ్రామములో గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి సర్పంచ్ మందుల నాగయ్య లు పాల్గొని ముందుగా గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ ఉత్సవాలు ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడంతో చాలా మార్పులు వచ్చాయని తెలిపారు. ప్రజా సంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ కు మనము ఋణపడి ఉంటామని తెలిపారు . ప్రపంచంలో ఉన్న గొప్ప చదువులు చదువుకొని న్యాయ, ఆర్థిక, సామాజిక, సాంఘిక వంటి అనేక శాస్త్రలు చదివారని, లండన్ లో ఎకనామిక్స్ చదివి ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి సరైన ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే హక్కు కల్పించారని, అంతేకాకుండా అందరికి సమానంగా మానవహక్కులు కల్పించారని తెలిపారు ఈ కార్యక్రమంలో గుడిబండ ఉపసర్పంచ్ జయ సింహారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ గీత, వంశి, సీఎం శ్రీనివాస్, కరుణాకర్, గుడిబండ గ్రామ ఎమ్మార్పీఎస్ శాఖ నాయకులు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే సునీత**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** భారతదేశం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతతో కలిసి ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆధునిక భారతదేశ నిర్మాణానికి, బడుగు బలహీన వర్గాల హక్కులకు, సమానత్వానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అంటరానితనం నిర్మూలన, మహిళా సాధికారత, కార్మిక హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన అంబేద్కర్.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల (దళితులు, గిరిజనులు) హక్కుల కోసం, సివిల్ సర్వీసెస్ వంటి రంగాలలో రిజర్వేషన్ల కోసం పోరాడిన సామాజిక సమరయోధుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కు, సమాన అవకాశాలు కల్పించేలా 'హిందూ కోడ్ బిల్లు' కోసం అంబేద్కర్ కృషి చేశారని చెప్పారు. 'అభ్యసించండి-సంఘటితం కండి-పోరాడండి" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపారని గుర్తుచేశారు.


దేశప్రజలు నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం జహంగీర్ విజయ గౌడ్, మాజీ సర్పంచ్ వంటేరు సువర్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, మాసాయిపేట గౌడ సంఘం అధ్యక్షుడు గొట్టిపర్తి బాలరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు సాగునీటి కష్టాలు రానియ్యం

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ చీఫ్ బీర్ల అయిలయ్య**

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :** ఎండాకాలంలో ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి కష్టాలు రానియ్యబోమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ చీఫ్ బీర్ల అయిలయ్య తెలిపారు. యాదగిరిగుట్టలో గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న నల్లచెరువుకు మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా.. గోదావరి జలాలతో ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను నింపుతున్నామని పేర్కొన్నారు. గతేడాది కూడా ఆలేరు నియోజకవర్గంలో దాదాపుగా 130 చెరువులను నింపి రైతుల పంటలను కాపాడామని, ఇప్పుడు కూడా అన్ని చెరువులను నింపి రైతన్నలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఆలేరు ఎమ్మెల్యే.. మిషన్ కాకతీయ పేరుతో జేబులు నింపుకున్నారే తప్ప ఒక్క చెరువును కూడా నీళ్లతో నింపలేదని విమర్శించారు. ఎండాకాలంలో కరువు కాటకాలతో రైతుల పొలాలు ఎండిపోవద్దనే ధృడ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలో ఎలాంటి రిజర్వాయర్లు, సాగునీటి కాలువలు లేకున్నా బీర్ల ఫౌండేషన్ సహకారంతో సొంత నిధులతో గొలుసుకట్టు కాలువలు, పిల్లకాలువలను మరమ్మత్తులు చేసి ప్రభుత్వ సహకారంతో ఆలేరు నియోజకవర్గంలో గోదావరి జలాలతో చెరువులను నింపుతున్నామని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నకు ఎలాంటి కష్టాలు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్యా మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ బరిగె రమ్య రాంచందర్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్న ఆంజనేయులు, సరోజ హరీష్, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్, బూడిద మధు, పేరబోయిన సత్యనారాయణ, బబ్బూరి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ బందారపు బిక్షపతి, జిల్లా కార్యదర్శి గుండు నరసింహ గౌడ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు సుడుగు జీవన్ రెడ్డి, మండల నాయకులు అరుణ్, ముక్కెర్ల వెంకటేష్, శ్రీరామమూర్తి గౌడ్, తదితరులు ఉన్నారు.

# డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్న అభిషేక్ శర్మ



పంజాబ్ లయన్.. అభిషేక్ శర్మ అంటేనే మైదానంలో సిక్సర్ల వర్షం గుర్తుకు వస్తుంది. క్రీజులోకి వచ్చాడంటే చాలు.. బౌలర్ ఎవరైనా లెక్కచేయకుండా బంతిని బౌండరీ అవతలకు పంపించడమే లక్ష్యంగా విరుచుకుపడాడు. 2024 ఐపీఎల్‌లో చెలరేగిపోయిన ఈ యువ సంచలనం.. తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులను వణికించాడు. స్ట్రైక్ రేట్‌లో సరికొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ.. టీమ్ ఇండియాకు భవిష్యత్ స్టార్‌గా ఎదిగాడు. కానీ ఇప్పుడు ఏమైంది.. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని క్రియేట్ చేస్తున్నాడు. ఉప్పల్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో 16వ సారి డక్ అయ్యాడు. క్రికెట్లో.. గోల్డెన్ డక్ అంటే ఏ బ్యాటర్ కైనా ఓ పీడకల అనే చెప్పాలి. కానీ సన్ రైజర్స్ యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మకు మాత్రం ఇది కామన్ అయిపోయింది. సోమవారం ఉప్పల్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచులో జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి బంతికే భారీ షాట్ కు ప్రయత్నించి బౌండరీ దగ్గర రవి బిష్ణోయ్ కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కు చేరాడు. దీంతో ఐపీఎల్ కెరీర్ లో తన తొలి గోల్డెన్ డక్ ను ఖాతాలో వేసుకున్నాడు. అభిషేక్ శర్మకు, సున్నాకు మధ్య ఉన్న బంధం ఈ ఏడాదితో మరింత గట్టిపడింది. పరుగుల వరద పారిస్తాడనుకుంటే.. డకౌట్ల సునామీని సృష్టిస్తున్నాడు. కేవలం 18 ఇన్నింగ్స్‌ల్లోనే 7 సార్లు ఖాతా తెరవకుండానే అవుట్ అయ్యాడు. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక సార్లు డకౌట్ అయిన భారతీయుడిగా రోహిత్ శర్మ (6) సంజు శామ్సన్ (6) రికార్డులను బద్దలు కొట్టాడు అభిషేక్. 2026లో అభిషేక్ డక్ యాత్ర: న్యూజిలాండ్ సిరీస్ లో 2 సార్లు, టీ 20 ప్రపంచ కప్ లో 3 సార్లు.. అందులో హ్యాట్రిక్ డకౌట్లు కూడా ఉన్నాయి.. ఐపీఎల్ 2026 సన్ రైజర్స్ హైదరాబాద్ పై ఒకసారి.. ఇప్పుడు రాజస్థాన్ పై మరోసారి సాగింది. అయితే అభిషేక్ బ్యాటింగ్ శైలి ఒక గ్యాంబ్లింగ్ లాంటిది. క్రీజులోకి రావడం.. బ్యాట్ ఝులిపించడం.. దొరికితే సిక్సర్, లేదంటే డ్రెస్సింగ్ రూమ్ కి వెళ్లి సెల్ఫీ తీసుకోవడం. ఇదే అతనికి శాపంగా మారింది. తన మొత్తం టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 16 సార్లు డకౌట్ అయ్యాడు. 82 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 165 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 2000 పరుగులు చేసిన సత్తా ఉన్నప్పటికీ.. నిలకడ లేని ఆట తీరు ఫ్యాన్స్‌ను టెన్షన్ పెడుతోంది. గతంలో కూడా అభిషేక్ ఇలాగే తడబడ్డాడు. మొన్నటి వరల్డ్ కప్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్ అయిన తర్వాత.. సూపర్ ఎయిట్స్‌లో 55, ఫైనల్‌లో 52 పరుగులతో టీమ్ ఇండియాను ఆదుకున్నాడు. అంటే.. ఇతను కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొడతాడు. కానీ అది ఎప్పుడు జరుగుతుందో దేవుడికే తెలియాలి. ప్రస్తుతానికి మాత్రం ఈ జీరోల హోరు నుంచి బయటపడి.. ఎస్ఆర్‌హెచ్‌కి పవర్‌ఫుల్ స్టార్ట్ ఇవ్వడమే అభిషేక్ ముందున్న అతిపెద్ద సవాలు అని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

# సన్ రైజర్స్‌కు మరో భువీ దొరికేశాడు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సోమవారం అద్భుతం చోటు చేసుకుంది. ఐపీఎల్ మొదలై ఇప్పటికే 18 ఏళ్లు పూర్తయ్యింది. ప్రస్తుతం 19వ సంవత్సరం నడుస్తుంది. ఈ 19 ఏళ్లలో ఇప్పటి వరకు నమోదు కానీ ఒక అద్భుతం సోమవారం జరిగింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరులో సన్ రైజర్స్ హైదరాబాద్ యువ పేసర్ ఈ ఘనతను సాధించాడు. ఒకప్పుడు సన్ రైజర్స్ హైదరాబాద్‌కు బౌలింగ్ టీమ్ అనే పేరు ఉండేది. తక్కువ స్కోర్లను కూడా డిఫెండ్ చేసుకునే నైపుణ్యం ఉండేది. అయితే గత నాలుగైదేళ్ల కాలంలో పరిస్థితులు మారిపోయాయి. ఈ ఐపీఎల్ ఆరంభానికి ముందు వరకు కూడా లీగ్‌లో అత్యంత బలహీనమైన బౌలింగ్ ఏదంటే ప్రతి ఒక్కరు సన్ రైజర్స్ హైదరాబాద్ అని చెప్పారు. అందుకు తగ్గట్లే తొలి 4 మ్యాచ్‌ల్లోనూ సన్ రైజర్స్ ఆటతీరు కనిపించింది. తొలి 4 మ్యాచ్‌ల్లో 3 సార్లు సన్ రైజర్స్ హైదరాబాద్ 200కు పైగా పరుగులు చేసింది. అయితే కేవలం ఒక్కసారి మాత్రమే డిఫెండ్ చేసుకోగలిగింది. మిగిలిన 2 సార్లు ఓడింది. దాంతో సన్ రైజర్స్ హైదరాబాద్ 250 కొట్టినా గెలవదనే ప్రచారం మొదలైంది. అయితే రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన పోరుతో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌కు కొత్త ఊపు వచ్చింది.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన పోరు ద్వారా సన్ రైజర్స్ తరఫున ప్రఫుల్ హింగే, సకీబ్ హుస్సేన్‌లు అరంగేట్రం చేశారు. ఈ ఇద్దరిని కూడా గతేడాది జరిగిన మినీ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఈ ఇద్దరు కూడా తమ డెబ్యూ మ్యాచ్‌లో డ్రీమ్ స్పెల్ వేశారు. ప్రఫుల్ హింగే అయితే తొలి ఓవర్లోనే 3 వికెట్లు తీశాడు. ఐపీఎల్ చరిత్రలో ఇన్నింగ్స్ మొదటి ఓవర్లో 3 వికెట్లు పడటం ఇదే తొలిసారి. ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.ప్రఫుల్ హింగేలో మరో భువనేశ్వర్ కుమార్ ఛాయలు కనిపించాయి. బంతిని స్వింగ్ చేస్తున్నాడు. డెక్‌ను గట్టిగా హిట్ చేస్తున్నాడు. బౌన్స్‌ను రాబడుతున్నాడు. భువీలో లేని వేగం ప్రఫుల్ హింగేలో కనిపించింది. ఈ సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ బౌలర్ తొలిసారి 140 కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేశాడు. తొలి మ్యాచ్‌లోనే ప్రఫుల్ హింగే 4 వికెట్లు తీసి ఔరా అనిపించాడు.మొన్నటి వరకు వీక్ అనుకున్న పేస్ బౌలింగ్.. ఇప్పుడు బలంగా కనిపిస్తుంది. రాజస్తాన్ రాయల్స్‌పై సన్ రైజర్స్ హైదరాబాద్ పేసర్ల బౌలింగ్‌ను చూశాకా.. అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇప్పుడు రండి రా చూస్కుందాం అంటూ సోషల్ మీడియాలో ఇతర జట్ల ఫ్యాన్స్‌కు సవాల్ విసురుతున్నారు.



# చెన్నైకి రెండో విజయం

## మారని కోల్‌కథ

## ఐదో మ్యాచ్‌లోనూ ఓటమి

## రాణించిన శాంసన్



చెన్నై: మాజీ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ పరాజయాల పరంపర కొనసాగుతూనే ఉంది. అటు సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ మరోసారి చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకుంది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో బ్యాటు, బంతితో అదరగొట్టిన చెన్నై 32 పరుగులతో కోల్‌కతాపై గెలిచింది. మరోవైపు నైట్‌రైడర్స్ ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ నాలుగింట్లో ఓడగా.. ఓ మ్యాచ్ రద్దయ్యింది. ముందుగా చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 192 పరుగులు చేసింది. సంజూ శాంసన్ (32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 48), బ్రెవిస్ (29 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 41), ఆయుష్ మాత్రే (17 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 38) రాణించారు. కార్తీక్ త్యాగికి రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో కోల్‌కతా 20 ఓవర్లలో 160/7 స్కోరుకే పరిమితమై ఓడింది. రమణ్‌దీప్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 35), పోవెల్ (31 నాటౌట్), రహానె (28), రఘువంశీ (27) ఫర్వాలేదనిపించారు. 3 వికెట్లు తీసిన చెన్నై స్పిన్నర్ నూర్ అహ్మద్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

### దెబ్బతీసిన నూర్:

ఛేదనలో కేకేఆర్ బ్యాటర్లు తడబడ్డారు. పేసర్లు ఖలీల్, అన్షుల్ ఆరంభంలో ఇబ్బందిపెట్టగా.. మధ్య ఓవర్లలో నూర్ కీలక వికెట్లతో కుదురుకోనీయలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన నరైన్ (24) ఉన్న కాసేపు బ్యాట్ ఝుళిపించాడు. మరో ఓపెనర్ ఆలెన్ (1) నిరాశపర్చాడు. కెప్టెన్ రహానె, రఘువంశీ మాత్రం మూడో వికెట్‌కు 50 రన్స్ జోడించారు. రహానె, గ్రీన్ (0)లను వరుస బంతుల్లో నూర్ అవుట్ చేయడం మరింతగా దెబ్బతీసింది. రింకూ (6)ను కూడా నూర్ పెవిలియన్‌కు చేర్చడంతో కేకేఆర్ 90/6 స్కోరుతో ఇబ్బందుల్లో పడింది. అటు సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరగడంతో చివర్లో పోవెల్, రమణ్‌దీప్ పోరాటం సరిపోలేదు.

### ధాటిగా ఆరంభమై..:



టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై ఇన్నింగ్స్ వేగంగా ఆరంభమైంది. మొదటి మూడు బంతులనే ఓపెనర్ శాంసన్ ఫోర్లుగా మలిచి స్టేడియంలో జోష్ నింపాడు. మరో ఓపెనర్, కెప్టెన్ రుతురాజ్ (7) మాత్రం వరుసగా ఐదో మ్యాచ్‌లోనూ విఫలమయ్యాడు. అయితే ఆయుష్ మాత్రే వచ్చీ రాగానే బ్యాట్ ఝుళిపించాడు. క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలపైనే దృష్టి సారించాడు. నాలుగో ఓవర్‌లో మాత్రే 4,4,6,6తో 21 రన్స్ రాబట్టాడు. ఇక ఆరో ఓవర్‌లోనూ హ్యాట్రిక్ ఫోర్లతో జోరు చూపించినా.. అదే ఓవర్ ఆఖరి బంతికి మాత్రేను వైభవ్ అవుట్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 47 పరుగుల భాగస్వామ్యం ముగిసినా.. పవర్‌ప్లేలో చెన్నై 72/2తో పటిష్టంగా కనిపించింది. కానీ స్పిన్నర్లు నరైన్, వరుణ్ రాకతో మధ్య ఓవర్లలో జట్టు స్కోరు నెమ్మదించింది. పేసర్ కార్తీక్ త్యాగి సైతం పదునైన బంతులతో కట్టడి చేశాడు. 12వ ఓవర్‌లో శాంసన్‌ను కార్తీక్ బౌల్డ్ చేశాడు. ఈ దశలో బ్రెవిస్‌కు సర్ఫరాజ్ (23) జత కలవడంతో స్కోరులో కదలిక వచ్చింది. 14వ ఓవర్‌లో సర్ఫరాజ్ 6, బ్రెవిస్ 4,4తో 15 రన్స్ రాబట్టగా.. 16వ ఓవర్‌లో బ్రెవిస్ 6,4, సర్ఫరాజ్ 4తో 20 రన్స్ సమకూరాయి. దీంతో స్కోరు కూడా 150 దాటింది. కానీ డెత్ ఓవర్లలో పుంజుకొన్న కేకేఆర్ బౌలర్లు వరుస ఓవర్లలో సర్ఫరాజ్, బ్రెవిస్‌ను పెవిలియన్‌కు చేర్చడంతో నాలుగో వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, శివమ్ దూబే (13 నాటౌట్) క్రీజులో ఉన్నా చివరి మూడు ఓవర్లలో చెన్నై 23 పరుగులే చేసింది. దీంతో ఈ జట్టు స్కోరు 200లోపే ముగిసింది.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!?



ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం. కేవలం ప్రస్తుతం సీజన్లోనే 5 మ్యాచ్‌ల్లో 200 పరుగులు సాధించి 263.15 స్ట్రైక్ రేట్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. జస్ప్రీత్ బుమ్రా వంటి మేటి బౌలర్‌ను ఎదుర్కొన్న మొదటి బంతికే సిక్స్ బాదడం, జోష్ హేజిల్‌వుడ్ వంటి విదేశీ పేసర్లపై ఆధిపత్యం చలాయించడం వైభవ్ ప్రత్యేకత. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో వైభవ్ డకౌట్ అయ్యాడు. ఇది అతని ఐపీఎల్ కెరీర్‌లో మొదటి వైఫల్యం. ఈ క్రమంలోనే మాజీ క్రీడాకారుడు సైమన్ డల్ వైభవ్‌కు ఓ ముఖ్యమైన హెచ్చరిక చేశాడు. 15 ఏళ్ల వయసులో వచ్చే స్టార్‌డమ్, డబ్బు అతనిని తప్పుదోవ పట్టించకూడదని, మేనేజ్‌మెంట్ కంపెనీల స్వార్థానికి బలవ్వకుండా తన కెరీర్ సుదీర్ఘంగా సాగేలా చూసుకోవాలని సూచించాడు. వైభవ్ తనపై వచ్చిన విమర్శలను పక్కన పెట్టి, ఐర్లాండ్ పర్యటనలో సత్తా చాటాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# రియాన్ పరాగ్‌పై కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. రియాన్ పరాగ్ ఫోజు కొట్టడం తప్ప రాణించింది ఏం లేదని మండిపడ్డాడు. కెప్టెన్‌గా.. బ్యాటర్‌గా అతను దారుణంగా విఫలమయ్యాడని అభిప్రాయపడ్డాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 57 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరుసగా నాలుగు విజయాల తర్వాత తొలి ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన క్రిష్ శ్రీకాంత్.. రియాన్ పరాగ్ చెత్త కెప్టెన్సీతోనే రాజస్థాన్ రాయల్స్ ఓటమిపాలైందని అభిప్రాయపడ్డాడు. 'రియాన్ పరాగ్ జట్టులో ఫోజు కొట్టడానికే ఉన్నాడు. స్టైల్‌గా బ్యాటింగ్‌కు వచ్చి త్వరగా ఔటయ్యాడు. ప్రెజెంటేషన్ వేడుకలో మాట్లాడి వెళ్లిపోయాడు. అంతా ఫోజు కొట్టడం తప్పా మరేమీ చేయలేదు. జడేజా వంటి సీనియర్ బౌలర్‌కు బౌలింగ్ ఇవ్వలేదు. ఎందుకని అడిగితే.. రవి బిష్ణోయ్‌నే సన్‌రైజర్స్ బ్యాటర్లు చితక్కొట్టారని, లెఫ్టార్మ్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మెరుగ్గా ఆడుతుండటంతో బౌలింగ్ ఇవ్వలేదని చెప్పాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్.. లెఫ్టార్మ్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయకూడదనే రూల్ ఏమైనా ఉందా? ఇది అసంబద్ధం.సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. ముఖ్యంగా ప్రఫుల్ హింగే తొలి ఓవర్‌లోనే మ్యాచ్‌ను ముగించాడు. ఇషాన్ కిషన్ కెప్టెన్సీ కూడా చాలా బాగుంది. వారికి నలుగురు యువ బౌలర్లున్నారు. వారితోనే రాజస్థాన్ రాయల్స్‌ను ఆలౌట్ చేశారు. అద్భుతం.'అని క్రిష్ శ్రీకాంత్ కొనియాడాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 216 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ ఇషాన్ కిషన్(44 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 91) తృటిలో శతకం చేజార్చుకోగా.. హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 40), నితీష్ కుమార్ రెడ్డి(13 బంతుల్లో 4 సిక్స్‌లతో 28), సలీల్ అరోరా(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/37) రెండు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, రియాన్ పరాగ్ తలో వికెట్ తీసారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19 ఓవర్లలో 159 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. డోనవన్ ఫెరీరా(44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 69), రవీంద్ర జడేజా(32 బంతుల్లో 5 ఫోర్లతో 45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించాడు.




# లెనిన్స్ నుంచి రేపు సాంగ్ విడుదల

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' నుంచి ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ 'ఎట్టా ఎట్టా' వీడియో సాంగ్‌ను ఏప్రిల్ 16న విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా.. కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, వంశీ ఐరటనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో ఒక వైవిధ్యమైన మాస్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



## డ్రాగన్ మూవీలో ఆలియా భట్?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



## జురాసిక్ పార్క్ మూవీని వదులుకున్న శ్రీదేవి

హాలీవుడ్ సినిమాల్లో అవకాశమొస్తే ఎవరైనా వదులుకుంటారా? డబ్బుకు డబ్బు.. కావాల్సినంత ప్రచారం రెండూ ఒకేసారి వచ్చి పడతాయి. అందులోనూ స్టీవెన్ స్పీల్‌బర్గ్ మూవీ అంటే కథేంటో కూడా అడగకుండా ఒప్పుకొంటారు. కానీ, అలనాటి నటి శ్రీదేవి మాత్రం నో చెప్పారట. 1993లో విడుదలైన 'జురాసిక్ పార్క్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షాన్ని కురిపించింది. ప్రపంచవ్యాప్తంగా బిలియన్ డాలర్ల వసూళ్లను రాబట్టింది. అలాంటి చిత్రంలో నటించే అవకాశాన్ని శ్రీదేవి కాదనుకున్నారు. అందుకు గల కారణాన్ని ఆమె ఓ సందర్భంలో పంచుకున్నారు. మీరెందుకు 'జురాసిక్ పార్క్' చేయడానికి నిరాకరించారు అని అడగ్గా, 'ఆ రోజుల్లో హాలీవుడ్ సినిమాలంటే ఏలియన్‌లా చేయడమే. కానీ, ఇప్పుడు అదొక గౌరవం. అందుకే ఒప్పుకోలేదు' అని శ్రీదేవి సమాధానం ఇచ్చారు. కేవలం 'జురాసిక్ పార్క్' మాత్రమే కాదు, శ్రీదేవి కెరీర్ టాప్‌లో ఉండగా, వివిధ కారణాల వల్ల చాలా పాత్రలు వదులుకున్నారు. అందులో 'డర్' కూడా ఉంది. 'చాందినీ, లమ్హే తర్వాత డర్‌లో నా పాత్ర చాలా సాధారణంగా ఉంటుందని భావించా. ఒకవేళ షారుఖ్‌ఖాన్ పోషించిన పాత్రలాంటిదైతే చేసేదాన్నేమో.ఆ క్యారెక్టరైజేషన్ నాకు బాగా నచ్చింది. ఇక జుహీచావ్లాకు అలాంటి పాత్ర కొత్తది. ఆమె సరిగ్గా సరిపోయారు' అని శ్రీదేవి చెప్పుకొచ్చారు. 2018, ఫిబ్రవరి 24న శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే.

## హై జవానీ తో ఇష్క్ హోనా హై' పస్ట్ లుక్ విడుదల

బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA